


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 31 డిసెంబర్ 2025 | 16 పేజీలు


## ప్రభుత్వ భూమిలో
# ప్రైవేటు దందా..!

- ఇష్టా రాజ్యాంగ మట్టి తవ్వకాలు.
- లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి
- కాంట్రాక్టర్ తీరుపై గ్రామస్థుల ఆగ్రహం.
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు





**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామంలో ప్రభుత్వ భూమిలో ప్రయివేటు కాంట్రాక్టర్ భూ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. వివరాల్లోకి వెళ్ళితే రాయికల్ పట్టణానికి ఒకప్పుడు అనుబంధ గ్రామం గా ఉన్న చెర్ల కొండాపూర్ గ్రామంలో మైతాపూర్ చెర్లకొండాపూర్ గ్రామాన్ని కలుపుతూ రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ గ్రామస్థుల, అధికారుల అనుమతి లేకుండా ప్రభుత్వ (మిగతా 2లో)


## వేములవాడలో
# ముక్కోటి ఏకాదశి శోభ

- భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ
- ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు ఉత్సవమూర్తుల దర్శనం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య,వేములవాడ**

వేములవాడలో మంగళవారం ముక్కోటి ఏకాదశి శోభ నెలకొంది. శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను అర్చకులు పెద్ద సేవపై మూడు సార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేయించటం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ (మిగతా 2లో)





## సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన
# కలెక్టర్ కోయ శ్రీహర్ష



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కారానికి తమ వంతు బాధ్యత (మిగతా 2లో)

# మహా శివరాత్రి జాతరకు సర్వం సన్నద్ధం

**సూర్య, వేములవాడ** 2లో

- జాతర విధులలో పాల్గొనే అధికారులు యాక్షన్ ప్లాన్‌తో రావాలి
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం




## 'ఖని' లో నాణ్యత లేని
# మాంసం విక్రయాలు..!?

- పర్యవేక్షణ లోపంతో పెట్రేగిపోతున్న మాంసం వ్యాపారులు
- డబ్బులు పోసి జబ్బులు కొనుక్కుంటున్న ప్రజలు
- 'మామూలు' గా తీసుకుంటున్న బల్దియా అధికారులు

**సూర్య-గోదావరిఖని:**

పండగలు, వారాంతాలు, సెలవు రోజుల్లో కొనుగోలు చేస్తున్న మాంసం నాణ్యత ఎంత ? కొనుగోలు చేస్తున్న మాంసం క్వాలిటీ ఎలా ఉంది అని ఒక్కసారైనా ఆలోచిస్తున్నారా? అంటే లేదు అనే సమాధానమే వస్తుంది. ఎందుకంటే ఇక్కడ అమ్ముతున్న మాంసం దాదాపు పూర్తిగా నాణ్యత లేని మాంసం అనే ఆరోపణలు బలంగా వెలబడుతున్నాయి. ప్రతిరోజు మున్సిపల్ అధికారులు వధించే జంతువులను (మేక, గొర్రె, పొట్టేలు) తనిఖీలు చేపట్టి, సంబంధిత వైద్యాధికారి ధ్రువపరిచిన తర్వాతనే ఆ జంతువులను కోయాల్సి ఉంటుంది. ఇలాంటి ఖచ్చితమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో మాంసం విక్రయాలు జరిపే వ్యాపారస్తులు



ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యత లేని, రోగాల బారిన పడిన వాటిని విక్రయిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపణలు (మిగతా 2లో)

# మహా శివరాత్రి జాతరకు సర్వం సన్నద్ధం

**సూర్య, వేములవాడ**

మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేప థ్యంలో వేములవాడ లోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బీ గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భక్తులు భీమేశ్వర ఆలయంలో స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు.వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్ టీ సీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమిం



చాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వ హణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. ఆలయం లోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద తాగు నీటి, మజ్జిగ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అల్పాహారం ఉప్మా, పులిహోర, పెరుగు అన్నం, నీటి వసతి చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. ప్రతి జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందుబాటులో పెట్టాలని ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులని ఆదేశించారు. మరో సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ఆలయ ఆవరణలో 24 గంటల పాటు వైద్య బృందం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫైర్ సేఫ్టీ అధికారులు ఆలయంలో పరిశీలించి, కావాల్సిన పరికరాలు వివరాలు అందజేయాలని సూచించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించ కుండా చూడా లని, సమ్మక్క సారాలమ్మ జాతర నేపథ్యం లో భక్తుల కోసం వైద్య బృందం అందు బాటులో ఉండాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగ ులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి చోట సైన్ బోర్డ్ లు ఉండాలని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలి పారు. దర్శనం, వెహికల్ ఇతర పాస్ లు ఎలాం టి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తామని విప్, ఇంచార్జి కలెక్టర్ స్పష్టం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకు ండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బీ గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతరకు వచ్చే వీఐపీల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వివరించారు. వేములవాడ లో కావాల్సిన సైన్ బోర్డ్, సి సి కెమెరాలు ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్ లను తమకు అప్పగించాలని వివరించారు.సమావేశంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు ఉన్నారు.

# 'ఖని'లో నాణ్యత లేని మాంసం విక్రయాలు.!?

*(మొదటి పేజీ తరువాయి)*

సైతం లేకపోలేదు. కొవిడ్ తర్వాత ప్రజలు భారీగా మాంసాహారం లాగించేస్తున్నట్లు వివిధ సర్వేల్లోనూ తేలింది. బిర్యానీ సెంటర్లూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో మటన్ విక్రయాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఫలితంగా మాంసంలో నాణ్యత పైనా అధికారులు దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది. వధించే జీవాలు ఆరోగ్యంగా ఉన్నాయా? లేదా రోగాలతో బాధపడుతున్నాయా? అని పరీక్షించే పశు వైద్యాధికారులు, పర్యవేక్షించాల్సిన పారిశుద్ధ్య అధికారుల జాడే ఇక్కడ లేదు. మాంసం విక్రయించే దుకాణాలకు సమీపంలోనే వధశాలను ఏర్పాటు చేసుకుని మునిసిపల్ డ్రైనేజీ లోనే వధించిన తర్వాత వెలువడే వ్యర్థాలను పడవేస్తున్నారు. ఇది ఎంత ప్రమాదమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీనికి తోడు రహదారి పక్కనే దుమ్ము, ధూళిలోనే అమ్మకాలు జరుపుతున్నారు. ఆహార కల్తీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతం నెంబర్ వన్ గా ఉంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ధ్రువీకరణ లేకుండానే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు చోట్ల మాంసం విక్రయాలు జరుగుతుండటం గమనార్హం. నిబంధనల ప్రకారం కబేళాలకు గొర్రెలు, మేకలు, పొట్టేళ్లను తీసుకెళ్లాలి. అక్కడ వైద్యుల నుంచి ధ్రువీకరణ(ముద్ర) పొందాలి. ఆ మాంసాన్ని ఒకరోజు వ్యవధిలో అమ్మాలి. అయితే ఇక్కడ దీనికి విరుద్ధంగా వధశాల అనేది లేదు. త్వరలోనే వధశాల ను అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, అప్పటివరకు ప్రజల ఆరోగ్యం గాలి కేనా అనే ప్రశ్నలు వెలువడుతున్నాయి. మటన్ వ్యాపారంలో ఎవరి ఇష్టం వారిదే. వారాల పాటు ఫ్రిజ్‌లో పెట్టి అమ్ముతున్నా, ఫలానా మాంసం అని ఏమార్చి ఇస్తున్నా అడిగేవారు లేరు. అనారోగ్యం పాలైన వాటిని తక్కువ ధరకు తీసుకొచ్చి అమ్ముతుండడంతో డబ్బులు పోసి జబ్బులు కొనుక్కున్నట్లుంది ఇక్కడ పరిస్థితి. కొన్ని సందర్భాల్లో ఇక్కడ మాంసం కొనుగోలు చేసిన పలువురు ఇదేమి మాంసం.. ఒక రకమైన వాసన వస్తుంది.. సరిగ్గా ఉడకడం లేదు.. ఏదో తేడాగా ఉంది అంటూ ప్రశ్నించడం జరుగుతుంది. ఇంత జరుగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్టుగా మామూలుగా తీసుకుంటూ, నిర్మాణ దశలో ఉన్న స్లాటర్ హౌస్ ను చూపిస్తున్నారు. మరి అప్పటివరకు ప్రజల ఆరోగ్యానికి గ్యారెంటీ ఎవరు? అనే ప్రశ్న వెలువడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కిశోర బాలికలు అవగాహన పెంచుకోవాలి

**సూర్య, హుజూరాబాద్**

కిశోర బాలికలు సమాజం పట్ల సమాజంలో జరుగుతున్న పలు అంశాల పట్ల అవగాహన తెలుసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలలో స్నేహిత – 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జరీనా డాక్టర్ తులసీదాస్ లు మాట్లాడుతూ కిశోర బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన ఉండాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల జరుగుతున్న నష్టాలు తెలుసుకోవాలని, వివాహ కనీస వయస్సు కన్నా ముందు వివాహం చేసుకోరాదని అన్నారు. బాలురు చెడు అలవాట్లకు బానిస కారాదని, వాటిని మొదటి సారి నో చెప్పాలని అన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశామని, మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అందులో చీటీ వేయాలని, రాసిన వారి విషయాలు రహస్యంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ ప్రవళిక, ఏఎస్ఐ కమల, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజేందర్ రెడ్డి, ఏఈఓ నిఖిల్




కుమార్, హెచ్ఎం సమ్మిరెడ్డి, సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ప్రైవేటు దందా..!

*(మొదటి పేజీ తరువాయి)*

భూమిలో ఇష్టా రాజ్యాంగా మట్టి తవ్వకాలు చేస్తూ రోడ్డు పనులకు విని యోగిస్తున్నాదని గ్రామస్తులు తెలుపుతున్నారు.గ్రామ రైతులకు కొనుగోలు కేంద్రం కోసం ఉన్న ప్రభుత్వ భూమిని,కాంట్రాక్టర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతూ మట్టిని పెద్ద ఎత్తున ట్రాక్టర్ లలో తరలిస్తూ,సొమ్ము చేసుకుంటున్నాడు.ఇదేంటని ప్రశ్నిస్తే, భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు.మాకు ప్రజా ప్రతినిధుల అండ ఉందని,ఎవరు ఏమి చేసిన మాకు అభ్యంతరం లేదని గ్రామస్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడుతున్నాడని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా తవ్వకాలు జరపడం,మట్టి ని అక్రమంగా తరలించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఇదంతా తతంగం జరుగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ మట్టి తరలింపుకు అనుమతులు తీసుకోవాలి కానీ,తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుం టున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఇట్టి విషయమై రాయికల్ తహ సీల్దార్ నాగార్జున ను వివరణ కోరగా ప్రభుత్వం నుండి ఎలాంటి అను మతులు ఇవ్వలేదని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జరపడం, అక్రమంగా మట్టి తరలించడం నేరమని,ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

# వేములవాడలో ముక్కోటి ఏకాదశి శోభ

*(మొదటి పేజీ తరువాయి)*

పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయంలో ఏకాంతంగా పూజలు నిర్వహించారు. భీమేశ్వర ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ తరఫున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం చేశారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.




# సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

*(మొదటి పేజీ తరువాయి)*

వహించడం ప్రశంసనీయమని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజానికి "సూర్య దినపత్రిక" కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందని, నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రిక కృషి అభినంద నీయమని అన్నారు. రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షిస్తూ, సూర్య దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య జిల్లా ప్రతినిధి కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, గోదావరిఖని ఆర్సి ఇంచార్జ్ నిట్టూరి జీవన్ బాబు, మంథని ఆర్సి ఇన్చార్జ్ తాటి శ్రీనివాస్ గౌడ్, సామల రాజేంద్రప్రసాద్, గూడూరి లక్ష్మణ్, రెబెల్లి విజయ్ భాస్కర్, మంగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన దొంత రమేష్

**సూర్య, హుజురాబాద్**

వైకుంఠ ఏకాదశిని పుర స్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లగా తిరుమలలో హుజురాబాద్ కు చెందిన టిపిసిసి ఎస్సి సెల్ మాజీ కార్యదర్శి దొంత రమేష్ కలిశారు. ఈ సందర్భంగా సిఎంకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.



# మెనూ కచ్చితంగా పాటించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

**సూర్య, వేములవాడ**



విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్య మైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణం లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం (మానాల)లో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్‌లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.

# జనవరి 1 నుండి 6 వరకు ఉచిత ఆరోగ్య క్యాంపు

**- అక్కుప్రెషర్, సుజోక్, అయస్కాంత, వైబ్రేషన్ థెరపీ ఉచిత చికిత్స సేవలు**

**- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పాలాస నరేందర్**

**సూర్య, వేములవాడ**



బీసీ సాధికారితసంఘం ఆధ్వర్యంలో జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో ఉచిత ఆరోగ్య క్యాంప్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం సమావేశంలో  మాట్లాడుతూ ఈ క్యాంపులో ముకేష్ చౌదరి అక్యుప్రేషర్లో డిపిటీ, గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో డిపిటీలు పాల్గొని, మోకాలి నొప్పులు,ఉభకాయం, రక్తపోటు,మధుమేహం,గ్యాస్ – మలబద్దకం, గర్భాశయ నొప్పి,వెన్ను,కీళ్ళ నొప్పులు,దీర్ఘకాలిక తలనొప్పి,సయాటికా, కంటి,ముక్కు,గొంతు,చెవి సమస్యలు,ఎత్తు పెరగడం,పక్షవాతం, ఫైల్స్ – మలవ్యాధి,డిప్రెషన్,మానసిక ఒత్తిడి,చేతుల్లో, పాదాల్లో తిమ్మిరి – జలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జబ్బులు ఉన్నవారికి చికిత్స పూర్తిగా ఉచితమని,ఒకే సారి రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు మాత్రం చెల్లించాలని,వ్యాధులకు మందులు లేకుండా చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని,జనవరి 1 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు,సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చికిత్స చేస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మారం కుమార్, పట్టణ బీసీ సాధికారిత సంఘము ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, కూరగాయల మల్లేశం, పిల్లల నర్సింహులు, వేముల రవీందర్ ఉన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**- ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చిన శ్రీవారు - భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు**

**సూర్య గంభీరావుపేట**



ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి  సందర్భంగా భక్తులు వివిధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజామున స్వామివారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చారు.

**- రామాలయంలో...**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయంలో శ్రీవారు ఉత్తరాద్వారం గుండా దర్శనమిచ్చారు. తెల్లవారుజామునుండే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. దేవతలందరూ దివి నుంచి భువికి తిరిగి వచ్చే పర్వదినంగా వైకుంఠ ఏకాదశి అని భక్తుల ప్రగాఢ నమ్మకం.



## అపరిచితులతో జాగ్రత్త..!

**- సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగి ఉండాలి.ఎస్ ఐ గణేష్**

**- డోర్ పోస్టర్లు అంటిస్తున్న సైబర్ క్రైమ్ వారియర్ రాజశేఖర్**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలో జరుగుతున్న సైబర్ క్రైంని నియంత్రించడం కోసం మండల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే నేత్రుత్వంలో పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన కూడళ్ళతో పాటు, హెూటల్స్, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ వద్ద డోర్ పోస్టర్స్ అంటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మండల ప్రజలకు సైబర్ క్రైం పట్ల పలుమార్లు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ మరింత సమాచారం అప్రమత్తత నిమిత్తం మండలం సైబర్ క్రైం వారియర్స్ అనే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. సైబర్ క్రైం వారియర్స్ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తూ అపరిచిత కాల్స్ అటెండ్ చేయవద్దని, ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు.టెలికం కంపెనీల పేరుతో వచ్చే ఫ్రాడ్ కాల్స్‌ని గుర్తించి ఫోన్‌లో సంభాషణలు కొనసాగించకూడదు అన్నారు. అపరిచితుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్‌కి ఓటిటి నంబర్ చెప్పకూడదు. ఆన్లైన్‌లో జాబ్స్ పేరుతో సహితం మోసాలు జరుగుతున్నట్లు గుర్తించలన్నారు. ప్రైజ్ మని గెలిచారని వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మకూడదన్నారు.మండల పరిధిలో ఎక్కడైనా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సైబర్ క్రైం పట్ల అవేర్ నెస్ డోర్ పోస్టర్స్ అంటిస్తున్న ముస్తాబాద్ పోలీసు స్టేషన్ సైబర్ క్రైమ్ వారియర్ రాజశేఖర్.




## మూగజీవాల ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత

**సూర్య, తంగళ్లపల్లి**



లక్ష్మిపూర్ గ్రామంలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వై నికిత. గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఇచ్చే విధానాన్ని,మూగజీవాలకు వచ్చే వ్యాధుల గురించి పశువైద్యాధికారి అంజిరెడ్డిని అడిగి తెలుసుకున్న డిప్యూటీ ట్రైని కలెక్టర్. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు అంజిరెడ్డి,మౌనిక,సర్పంచ్ నాయిని సాయి కృష్ణ,తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మాందాటి తిరుపతి యాదవ్,ముఖ్య సలహాదారులు గోట్ల ఐలయ్య యాదవ్,చేన్నవేణి తిరుపతి యాదవ్,ఉప సర్పంచ్ పరశురాములు,ఏఎంసి డైరెక్టర్ బాలు,వార్డ్ మెంబర్లు,గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు ఆర్కుటి రాములు,గోర్ల పెంపకం దారులు మల్లయ్య, చీమల ఎల్లయ్య,జడ మల్లయ్య,నాగసాని ఎల్లయ్య, ధరణి కనుకయ్య, పశు వైద్య శాఖ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోత్తూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బోర్ మోటార్ వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామీ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ ప్రోపరేటర్ కోల నాగరాజు బోర్ మోటార్ వితరణగా అందజేయగా గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్,గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు గుంటి అంజయ్య,వార్డు సభ్యులు మౌనిక మల్లేశం, మల్లేశం, మహేష్, ఆర్కే రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో మరణించిన సయ్యద్ సాదిక్, శాత్రాజుపల్లెలో మరణించిన బాలసాని రాములు గౌడ్‌ల భౌతిక కాయాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగళవారం నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మ్యాకల శ్రీనివాస్, గుడిసె సదానందం, అంజాత్ పాషా, షేక్ ఇమామ్, గౌస్ బాబా, ఉమర్, ఇంతియాజ్, ఐత వెంకటేశం, వనపర్తి పర్ష రాములు, విక్కుర్తి సాయి తదితరులు ఉన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 31 డిసెంబర్ 2025 4

# అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా స్థాయి నూతనంగా గౌడ కులస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారికి జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా గౌడ కులస్తులు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందడం ఆనందకరమని, ఇది వారి ఐక్యతకు, సామాజిక చైతన్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి అభివృద్ధి నిధిని ప్రజలకు సద్వినియోగం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, గౌడ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేయాలి

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఎస్సి, ఎస్టీ, అట్రాసిటీ కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సి, ఎస్టి, అట్రాసిటి కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు బాధితులకు అందించవలసిన లబ్దిపై కమిటి సభ్యులు చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సి, ఎస్టి, అట్రాసిటి కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగులో ఉన్న 227 అట్రాసిటి బాధిత కుటుంబాలకు రూ. 17,93,700లు మంజూరి చేసినామని, పెండింగ్ లో ఉన్న 166 కుటుంబాలకు కూడా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే మంజూరి చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత కమిటి సభ్యులకు తెలియజేసారు. ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డేలను ఎస్సి,ఎస్టీల కాలనీలలో కాకుండా గ్రామ పంచాయతి ఆవరణలో నిర్వహించాలని కమిటి సభ్యులు కోరారు. సమావేశంలో చర్చించిన అంశాలను మినిట్స్ రూపములో కమిటి సభ్యులకు, ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు అందిస్తామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డివోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, జగిత్యాల,మెట్పల్లి డిఎస్పీలు రఘుచందర్,రాములు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సి కార్పోరేషన్ డా. ఎస్. కిషోర్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ ప్రసాద్, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎస్సి, ఎస్టీ అట్రాసిటి కమిటి సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఎక్సలెన్సీ అవార్డ్లు అందుకున్న జిల్లా వాసులు

**సూర్య జగిత్యాల అర్బన్**




ఉమ్మడి జిల్లా కరీంనగర్‌లో విరాట్ క్రియేషన్స్, ఏ ఎం సి ప్రొడ్యుకేషన్స్ మంగళవారం నిర్వహించిన యూ ట్యూబ్ లో రాణిస్తున్న ఆర్టిస్టులకు తెలంగాణ ఫిలిం స్టార్ ఎక్సలెన్సీ 2005 అవార్డుల కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన కళాశ్రీ అధినేత గుండేటి రాజు, డి సి చంద్రశేఖర్‌లకు ప్రముఖ యూ ట్యూబ్ దర్శకుడు రామ్ మొగిళోజి, సునీతా రెడ్డి, ఆంజనేయులు చేతుల మీదుగా ఎక్సలెన్సీ అవార్డులను అందజేశారు. దాదాపు తెలంగాణ నుండి 200 యూ ట్యూబ్ కళా కారులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రకాశ్ రావు, యూట్యూబ్ ఫేం సునీత, తెలంగాణ లక్ష్మీ, దూలం తిరుపతి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వైకుంఠ ఏకాదశిగా కూడా ప్రాచుర్యంలో ఉన్న ఈ పర్వదినం రోజు తెల్లవారుజాము నుండే వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని కలెక్టర్ దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు దర్శించుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి అంబారీ పెట్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాతన మార్కెట్‌లో గల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం కోసం భక్తులు వేకువజాము నుండి క్యూ లైన్లలో వేచి చూశారు. బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తరించారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యా,వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఎక్కడ సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

**సూర్య/రాయికల్**



టిఆర్టియు టిఎస్ రాయికల్ మండల శాఖ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మంగళవారం ఆవిష్కరించారు.ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి,వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం,ప్రధాన కార్యదర్శి రావర్తి నర్సయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్,ఉపాధ్యకులు చెట్పల్లి బాపురావు, కార్యదర్శి సిలివేరి రమేష్,జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్,రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గట్టు రమేష్ నర్సయ్య,శివానందం,పద్మ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా రాఘవపట్నం గ్రామానికి చెందినటువంటి చాతల్ల పోషవ్వ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు దయా హృదయంతో తోచిన విధంగా ఆర్థిక సహాయం మొత్తం 19500 వారి కుటుంబంకి అందచేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్లు కాసారపు భవాని అరవింద్ గౌడ్, కొలకాని జలంధర్, ఉపసర్పంచ్ సిరవేణి రవి మాజీ సర్పంచ్‌లు రాగం శంకరయ్య బుర్ర తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ వోద్నాల అంజయ్య, కాళ్ళ రమేష్ (RGP సేవా సమితి అడ్మిన్) మాతులాపురం రాయమల్లు, చాతల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ స్కూల్‌లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో గల ఆల్ఫోర్స్ స్కూల్లో విద్యార్థులచే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైష్ణవ సాంప్రదాయాలో అత్యంత వైభవంగా చెప్పుకునే పండుగ ఈ పండుగ రోజు భక్తులు వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి భగవంతుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. జగిత్యాల కృష్ణ నగర్లో గల ఆల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్లో విద్యార్థులు శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవి రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి నాటికలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 31 డిసెంబర్ 2025



# అందరివాడు ఈ ఆఫీసర్


**- ఆ సారు.. అంతా సాదా సీదా..! - తహసీల్దార్ కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి..**

**- జగదీశ్వర్ రావుకు అభినందనల వెల్లువ..**

**సూర్య, కాల్వశ్రీరాంపూర్**

అధికారి అంటేనే హడావిడి చేయడం.. ఆడంబరాలకు పోవడం.. కింది స్థాయి సిబ్బందిపై అజమాయిషీ చూపించడం.. ఇలాంటివి చూస్తుంటాం.. కానీ ఆయన మాత్రం ఉన్నత స్థాయి అధికారిగా ఉన్నప్పటికీ సాదా సీదాగా పని కానిస్తారు.. అధికారి అంటే ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే ఆయన నైజం... అందుకే అందరివాడు అనిపించుకు న్నాడు.. అధికారిగానే కాకుండా ఇతర రంగాల్లోనూ రాణిస్తూ.. సేవా కార్యక్రమాల్లోను పాలుపం చుకుంటున్నారు. రెవెన్యూ శాఖలో తాజాగా డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన ఆయనపై ప్రజలతోపాటు అన్ని వర్గాల వారు అభిమానం చూపిస్తూ.. ప్రశంసల వర్షం కురిపి స్తున్నారు. ఆయనే కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్






రావు.. కాల్వ శ్రీరాంపూర్ మండల తహసీల్దార్ గా పని చేస్తున్న ఆయన డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందాడు.

**గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నత స్థాయికి..**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన జగదీశ్వర్ రావు 10వ తరగతి వరకు అదే పాఠశాలలో చదివారు. కొద్ది రోజులు ఆంధ్ర దినపత్రికలో జర్నలిస్టుగా పని చేశారు. 1997 డీఎస్సీలో ఎంపికై కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేశారు. అనంతరం కొన్నాళ్ల పాటు ఎంపీడీవో విధులు నిర్వహించారు. అనంతరం గ్రూప్- 2లో ఎంపికై నాయబ్ తహసీల్దార్ గా పని చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ లో పని చేస్తున్న జగదీశ్వర్ రావు ఫిబ్రవరి 2025లో కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ గా బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. అనంతరం గ్రామాల్లోని పలు భూ సమస్యలను పరిష్కరించి, ప్రజల మన్ననలు పొందారు.

**రచయితగానూ.. సేవలతో..**

రెవెన్యూ శాఖలో పని చేస్తూనే పలు రచనలు కూడా చేశారు. లిటిల్స్ (బైలింగ్వల్) పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లీష్ లో రచించారు. అలాగే చిలుక సహాయం, మై ట్రస్ట్ విత్ నైటింగేల్, వంటి రచనలు చేశారు. లిటిల్స్ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేశారు. ఆయన చేసిన సేవలను, వృత్తి నిబద్ధతను, డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి కల్పించింది.

**అభినందనల వెల్లువ..**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పదోన్నతి పొందిన తహసీల్దార్ జగదీశ్వర్ రావుకు అభినందనలు తెలుపుతున్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి ప్రజలు, మండల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సత్కరిస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# హద్దు దాటొద్దు.. ఇబ్బందులు పడొద్దు

**- నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి - కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేక మైన కార్యకలాపాలకు పాల్పడకూడదని,ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా,ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,ట్రిపుల్ రైడింగ్, రాష్,రాంగ్ రూట్డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్,ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నూతన సంవత్సర సందర్భంగా ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే ఫేక్ లింక్స్, కాల్స్ కు స్పందించవద్దని, బ్యాంకు ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దని తెలిపారు. టపాసులు, మైకులు తక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజేలు



నిషేధమని వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతామన్నారు. పై ఆంక్షలు ఎవరైనా అతిక్రమించిన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం తక్షణమే అందించాలని ప్రజలకు సూచించారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాట" చేయూతతో విద్యార్థులకు మినరల్ వాటర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమెరికా లోని మిన్నెసోటా అసోసియేషన్ డైరెక్టర్ మండల సమీరా రెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వీలుగా పాఠశాలలోని ఓ గదిలో రూ. లక్షన్నర వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ మండల రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మండల సత్యనారాయణ రెడ్డిలు వాటర్ ప్లాంట్ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాఠశాలల అభివృద్ధికి.. విద్యార్థుల సంక్షేమానికి మాట అసోసియేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని డైరెక్టర్ మండల సమీరారెడ్డి పేర్కొన్నారు. కాగా తమ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించి విద్యార్థులకు మినరల్ వాటర్ అందించేలా చొరవ చూపిన మండ'ల సత్యనారాయణ రెడ్డికి.. ఆర్థికంగా సహకారం అందించిన సమీరారెడ్డికి పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు చట్టలపై అవగాహనా పెంచుకోవాలి

**సూర్య, ఎలిగేడు**



ప్రతి ఒక్కరు చట్టాలపై పూర్తి అవగాహనా పెంచుకోవాలని తహసీల్దార్ యాకన్నా అన్నారు. మంగళవారం మండలం లోని నారాయణపల్లి లో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అంటరాని తనం, కులావివక్ష పాటించ వద్దని అలాంటప్పుడు చట్టానికి ఎవ్వరు అతిథులు కారని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనా పై ఆరతీశారు.ఈ కార్యక్రమం లొ ఎంపీడీవో భాస్కర్ రావు, గ్రామ సర్పంచ్ లత - శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఎ ఎస్ ఐ భాస్కర్,ఆర్ ఐ జయ లక్ష్మి, జిపిఓ అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాపయ్య ,ఎస్సీ వెల్ఫేర్ అధికారి ఆంజనేయులు,అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కుల్ల రాజేందర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ముత్తారం మండలం పోతారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న కుల్ల రాజేందర్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మహిపాల్ రెడ్డి,పాలంపల్లి ఆదర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కుల్ల రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని,ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళాన్ని బలంగా వినిపించే విధంగా సంఘాన్ని ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు,సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు కుల్ల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెకు, మేకలు నట్టల నివారణ మందుల పంపిణి


**సూర్య, ఎలిగేడు**



మండలం లోని శివపల్లి గ్రామం లో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువైద్యురాలు రూప్సీ తెలిపారు. అందు లో భాగంగా 830 పశువులు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ దుగ్యాల వాణి - గోపాల్ రావు, ఉప సర్పంచ్ పొన్నాల సౌజన్య , యాదవ సంఘం అధ్యక్షులు అమ్ముల ఓదెలు గోపాల మిత్ర సమ్మయ్య, పాకీరొద్దీన్, వెటర్నరీ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సంపత్ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని 30 గ్రామాల సర్పంచ్ లు ఫోరం ఏర్పాటుకు రెండు వర్గాలుగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. అందులో మెజార్టీ గా 17 గ్రామాల సర్పంచ్ లు మెజార్టీ ఉండగా ఫోరం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా సంపత్ రావు, గౌరవ అధ్యక్షులుగా వెలిచాల రాజయ్య, ఉపాధ్యక్షులుగా గోగు రాజయ్య, కొమ్ము సుజాత, ప్రధాన కార్యదర్శిగా కల్వల తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా కనుకమ్మ , జూపాక శ్వేత, వేల్పుల రమేష్, సోమ కుమార్ లను ఎన్నుకున్నారు.

### ముక్కోటి ఏకాదశిసందర్భంగా

# విష్ణు నామస్మరణతో మార్మోగిన నగరం

**సూర్య కరీంనగర్**

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు నగరంలోని వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుండి భక్తులు బారులు తీరి ఆ వైకుంఠనాధున్నీ ఉత్తర ద్వారం గుండా వెళ్లి దర్శనం చేసుకున్నారు.నగరంలోని వావిలాల పల్లి లోని రామాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేచినేని అశోక్ రావు మరియు ఆలయ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో ఉత్తర ద్వారా ఏర్పాట్లను చేశారు.భక్తులు ఆ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ రావు మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని



పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నామని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే ప్రతిష్టించిన ఈ ఆలయంలో ప్రతి ఏట వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని..అదేవిధంగా ధనుర్మాస ఉత్సవాలతో పాటు శ్రీరామ నవమి రోజున స్వామి వారి కళ్యాణంతో అనేక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వేకో జామ నుండే చేరుకొని స్వామివారిని దర్శనం చేసుకున్నారని.. భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా తగిన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు చరణాచార్యుల బృందం తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ మేచినేని అశోక్ రావు,కార్యదర్శి బీవీ రావు, కోశాధికారి వెంకటేశం, మేచినేని పవన్ రావు, ప్రవీణ్ రావు రమ్యకృష్ణ, సంజీవ రావు, డాక్టర్ రమణాచారి, భూపతి రావు, అరుణ, సత్యప్రియ,రాంకిషన్ రావు,ఆకారపు భాస్కర్ రెడ్డి, బండారు వేణు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### - ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు జరిపారు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం 4గంటల నుండి భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకునేందుకు బారులు తీరారు.భక్తుల దర్శనం కోసం స్వామివారిని పూలమాలతో విద్యుత్ బల్బులతో అర్చకులు శేషం శ్రీనివాస్ చార్యులు ఆధ్వర్యంలో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం అత్యంత పుణ్యఫలమని,సమస్త పాపాలు నశించి,మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం.పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో క్యూలో గంటలు తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతో షాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆలయం వద్ద శ్రమదానం నిర్వహించారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరు పతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకట రమణారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,మాజీఎంపీపీ కొత్త వినీత రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు కాటం సంపత్ రెడ్డి, బోయిని రమేష్,ఆకవరం భవాని శివప్రసాద్,



కొంకట మౌనిక,పీచు సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,జీల సంపత్ యాదవ్,శేషం నరసింహచార్యులు,పూల లచ్చిరెడ్డి,గందే రాజయ్య, ఎనగందుల శారదలక్ష్మణ్,బూర వీరేషం,దుబాల శ్రీనివాస్, వార్డు సభ్యులు పెసరు ప్రమీల శ్రీనివాస్, వంతడపుల దిలీప్ కుమార్,కాశ బోయిన రమేష్, మంథని ప్రియాంక మహేందర్, నాంపెల్లి శిరీష సురేష్,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరి రాధాకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ తాళ్లపల్లి రాజయ్య,గందే సంపత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



---

# మతసామరస్యానికి ప్రతీక

### - వెంకటేశ్వర ఆలయంలో ముస్లిం మైనార్టీ నేత ఎంఏ సమద్ ప్రత్యేక పూజలు

**సూర్య తిమ్మాపూర్**

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ మంగళవారం..మత సామరస్యానికి ప్రతీకగా ఒక అరుదైన సన్నివేశం ఆవిష్కృతమైంది. దీనికి ఇంతటి ప్రాధాన్యత ఎందుకంటే ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన నేత ఎంఏ సమద్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పూర్వకంగా పూజలు చేశారు.ఈ సన్నివేశం మత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థాని



కులు అభిప్రాయపడుతున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం మోక్ష ప్రాప్తికి దారి తీస్తుందనే నమ్మకంతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్న నేపథ్యంలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నేత ఈ ప్రత్యేక పూజలు చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా ఎం.ఏ సమద్ మాట్లాడుతూ, "దేవుడు ఒక్కడే, మతాలు వేరైనా భక్తి ఒక్కటే. వెంకటేశ్వర స్వామిపై నాకున్న భక్తి కారణంగా ఈ పూజలు నిర్వహించాను" అని తెలిపారు. ఇటీవల మహాత్మానగర్లో జరిగిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలోనూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించానని చెప్పారు. హిందువులకు సంబంధించిన అన్ని పండుగల్లోనూ మత సామరస్యానికి ప్రతీకగా పాల్గొంటున్నానని సమద్ తెలిపారు.

---

## వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారంలో భక్తుల దర్శనం

**సూర్య. ఇల్లంతకుంట**

వైకుంఠ ఏకాదశి శుభదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో ఉత్తరద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. మంగళవారం పోత్తూరు గ్రామంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వారా దర్శనం) వేడుకలు సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జంగంరెడ్డి పల్లే లో శ్రీ రామలింగేశ్వరస్వామీ, వల్లంపట్ల, గాలిపల్లి, రేపాక, ఆనంతారం, ముస్కానీపేట, సోమారం పేట, రహీం ఖాన్ పేట గ్రామాల్లోని అలయాల్లో



ప్రత్యేకంగా ఉత్తర ద్వారాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఆ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, బండారి నరేష్ గౌడ్,మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్,వార్డు సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## గ్రామాభివృద్ధికి పట్టుదలతో పని చేయాలి

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**



గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిత్యం ప్రజల మధ్య ఉండి పని చేయాలని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్లోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో సిపిఐ మద్దతుతో ఇటీవల ఎన్నికైన సర్పంచ్ కొయ్యడ సృజన్ కుమార్, ఉప సర్పంచ్లు పైడిపల్లి వెంకటేష్, చింతపూల అనిల్ కుమార్తో పాటు వార్డు సభ్యులను జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్తో కలిసి ఆయన శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే సమాజం ముందుకు సాగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. గెలుపు–ఓటములను సమానంగా స్వీకరించి ప్రజల కోసం పనిచేస్తే భవిష్యత్తులో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిహెచ్సిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫార్మసీ విభాగంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల మందులను పరిశీలించారు. మందుల నిల్వలు, నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను జాగ్రత్తగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మంగళవారం గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతూ...14వ వార్షిక బ్రహ్మోత్సవములు మామిడాలపల్లి శ్రీ పద్మావతి, శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమందు జనవరి 19 సోమవారం నుండి జనవరి 21వ తేదీ శుక్రవారం వరకు 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, కాబట్టి మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## శస్త్రలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ద్వారం వద్ద పూలు, ఆకులతో వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పెట్టారు. విద్యార్థులు ద్వారం గుండా వెళ్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. విద్యార్థులు వెంకటేశ్వర స్వామి భక్తి గీతాలను ఆలపించారు. మన పండుగల సాంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ వేణు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు

## - ఉత్తర ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు

**సూర్య, హుజురాబాద్**

ధనుర్మాసంలో హిందువులు ఏకాదశి రోజున జరుపుకునే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. పండుగ సందర్భంగా పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించడానికి ప్రత్యేకంగా తయారు చేశారు. మంగళవారం తెల్లవారుజామున వైకుంఠ ఏకాదశి వేడుకలను వేద పండితులు శ్రీధరాచార్యులు, వామనాచార్యులు, సంజయాచార్యులు, సంతోషాచార్యులు, నిఖిలాచార్యులు, సూదర్శనా చార్యులు సాంప్రదాయ బద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగాలంకరింపజేసిన పల్లకిపై దేవాలయం చుట్టూ భక్తులు తమ భుజాలపై మోస్తూ జై శ్రీమన్నారాయణ అని అంటూ భక్తి పారవశ్యంతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా వేద పండితులు వైకుంఠ ఏకాదశి



ప్రాశస్త్యాన్ని వివరించారు. ఉత్తర ద్వార దర్శనం ఎందుకు చేసుకోవాలో సవివరంగా, సోదాహరంగా భక్తులకు వివరించారు. అనంతరం భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

**- వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తి...**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన వేడుకల్లో ప్రత్యేక పూజల్లో హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారి పల్లకిని మోశారు. వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం దేవాలయంలో ప్రత్యేకంగా స్వామివారిని వైకుంఠంలో శేష శయన తల్పంపై పడుకునే విధంగా అలంకరించారు. ఈ అలంకరణకు భక్తులు పారవశ్యంతో నిజంగా వైకుంఠాన్ని తలపించే విధంగా ఉందని భావించారు. వైకుంఠ దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.



ఈ కార్యక్రమంలో సీతారామ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ క్యాస చక్రధర్, కమిటీ సభ్యులు శ్రీహరి, మహాదేవ్, శ్రావణ్, శ్రీనివాస్, వికాస తరంగిణి అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, బుర్ర నటరాజ్, చైతన్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- కేసి క్యాంపులో...**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వైకుంఠ ఏకాదశి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు నంద కిషోర్ ఆచార్యులు వైకుంఠ ఏకాదశి పర్వదినం యొక్క విశేషాలను భక్తులకు వివరించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వల్ల జరిగే ఫలితాలను వివరిస్తుండగా భక్తులు పారవశ్యంతో జై శ్రీమన్నారాయణ అంటూ నినాదాలు చేశారు.

# స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తాం...

## - జనవరి ఒకటి నుంచి కొత్త మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తాం
## - నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యా శ్రీనివాసరావు

**సూర్య, తిమ్మాపూర్**

నుస్తులాపూర్ లో జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి స్వచ్ఛమైన తాగునీటిని గ్రామస్తులకు అందిస్తామని తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు పేర్కొన్నారు. నుస్తులాపూర్ ఆలయం పక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ కు రావడంతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో జనవరి 1వ తేదీన కొత్త మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్‌రావు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పాత వాటర్ ఫిల్టర్‌ను పూర్తిగా మార్చి, కొత్తగా వాటర్ ఫిల్టర్ తో పాటు ట్యాంక్‌ను ఏర్పాటు చేయించడంతో పాటు, వాటర్ ప్లాంట్ గదిని శుభ్రపరిచే పనులు దగ్గరుండి చేయించారు. గ్రామ ప్రజలకు నిరంతరం నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి



చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస రావు పేర్కొన్నారు.

**- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు...**

నుస్తులాపూర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నుస్తులాపూర్ చౌరస్తాకు ఆనుకుని ఉన్న రాజీవ్ రహదారికి సంబంధించిన రోడ్ గ్రిల్స్ పక్కన ఉన్న తారు రోడ్డు, అలాగే సెంట్రల్ పోల్స్ హైమాస్ట్ లైట్స్ సమస్యలపై హెచ్ కె ఆర్ టోల్‌గేట్ సిబ్బందిని పిలిపించి మాట్లాడారు. రహదారికి సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత, ప్రజల సౌకర్యం దృష్ట్యా తక్షణమే చర్యలు తీసుకోవాలని టోల్‌గేట్ సిబ్బందిని సర్పంచ్ కోరారు. ఇందులో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 66 డివిజన్లలో ఓటర్ల ఫిజికల్-ఈ మ్యాపింగ్ ప్రారంభించాలి

**- కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివి జన్లలో డివిజన్ వారీగా ఓటర్ల ఫిజికల్, ఈ మ్యాపింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో ఓటర్ల ఈ మ్యాపింగ్, నల్లా కనెక్షన్ సర్వే, ఎన్‌పిడిసిఎల్ కమర్షియల్ మీటర్ సర్వే, ఆస్తి పన్నుల వసూళ్లపై చర్చించారు. జనవరి 10లోగా డోర్ టు డోర్ నల్లా కనెక్షన్ సర్వే పూర్తి చేయాలని, అక్రమ నల్లా కనెక్షన్లను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, పెండింగ్ నల్లా పన్నులు మరియు ఆస్తి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. పోలింగ్ స్టేషన్, డిలిమిటేషన్ ప్రకారం ఓటర్లను క్రమబద్ధంగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



పరమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భక్తుల రాకతో కిటకిటలాడింది. స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడం వలన అజ్ఞానం తొలగి జ్ఞాన ప్రాప్తి, మోక్ష ప్రాప్తి కలుగుతుంది అనేది భక్తుల నమ్మకం. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణంతో మారుమ్రోగింది. దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్‌లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. భక్తులకు స్వామివారి దర్శన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## స్వామివారికి పురవీధుల్లో పల్లకి సేవ

**సూర్య, కరీంనగర్**



శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం రాంనగర్ నందు ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉత్తరాద్వారం గుండాస్వామివారు పురవీధుల్లో పల్లకి సేవ ద్వారావిహరించి ఆలయంలో కొలువుదీరారు. అనంతరం భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ నగర అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ, ఆలయ గౌరవాధ్యక్షులు మల్లికార్జున రాజేందర్ ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ భక్తులు పాల్గొన్నారు.

## మహిళలకూ చీరలు పంపిణీ చేసిన గ్రామాల సర్పంచ్‌లు

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని రంగారావుపల్లి, కాసారం గ్రామల సర్పంచ్‌లు, వేముల జ్యోతి దామోదర్, దాసరి శంకరయ్యలు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ సమైక్య సిఏ ద్యావ శ్రీలత, కార్యదర్శి సరిత, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**- ఉత్తర ద్వార దర్శనం**

**సూర్య, కరీంనగర్**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో పరివార సమేత దుర్గాభవానీ అమ్మవారిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. ఆలయాన్ని సర్వంగ సుందరంగా పూలతో అలకరించారు. దీపాకాంతుల్లో వెలిగిపోతు అమ్మవారు భక్తులను కటాక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్‌కృష్ణ శర్మ విశేష అభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి బాధ్యులు వంగళ లక్ష్మన్, వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, మాజీ కార్పోరేటర్ వంగళ శ్రీదేవిలతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి భౌతిక శాస్త్ర పరీక్ష లో సత్తా చాటిన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఇటీవల ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ నిర్వహించిన జాతీయ స్థాయి భౌతిక శాస్త్ర పరీక్ష (ఎన్.ఎస్.ఇ.పి) పోటీలలో స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న చవట వెంకట మోక్షిత్, గంప సహస్రలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి హెూమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు ఫిబ్రవరిలో నిర్వహించే ఐ.ఎన్.పి.హెచ్.ఒ-2026 (ఇండియన్ నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్)కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోపీ కృష్ణ తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 12,000 మంది విద్యార్థులు పాల్గొనగా కేవలం 18 మంది విద్యార్థులు మాత్రమే ఐ.ఎన్.పి.హెచ్.ఒ-2026కు అర్హత సాధించగా, అందులో ఇద్దరు పారమిత పాఠశాల విద్యార్థులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో అత్యు త్తమ ప్రతిభ ను కనబరిచి ఐ.ఎన్.పి.హెచ్.ఒ-2026కు అర్హత సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్స్ చంద్రమౌళి శర్మ, శ్రీనివాస్ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాములు ప్రత్యేకంగా అభినందించారు.

### ఎల్ఎండి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు..

**- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.. - స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం..**

**- దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు తెల్లవారుజామున నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేలాదిమంది భక్తజనం రాత్రి వరకు స్వామివారిని వైకుంఠ (ఉత్తర) ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వారిని అర్చకులు పూలతో అలంకరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఎల్ఎండి కాలనీ ఉద్యోగస్తులు అధికారులు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గోవర్ధన వెంకటాచార్యులు,గోవర్ధన శ్రీకాంత్ ఆచార్యులు ప్రత్యేక అర్చనలు పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు భక్తజనంతో నిండిపోయింది.







# ధర్మపురిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహిఁచారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు స్వామివారికి వేకువ జాము నుండే ప్రత్యేకముగా సుప్రభాత సేవ, అర్చన, అభిషేకాలు, తదితర పూజారి కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణల



మధ్య ఉత్తర ద్వార తలుపులను తెరవగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నర్సింగ రావు తో కలిసి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారంనకు ఎదురుగా వివిధ రకాల పూలతో అలంకరించిన ప్రత్యేకమైన వేదికపై ముగ్గురు స్వాములను ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నేత జువ్వాడి నర్సింగరావు స్వామి వారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినం



ఆధ్యాత్మిక పరంగా ఎంతో విశిష్టత కలిగి ఉందని, భక్తి భావంతో చేసే ప్రార్థనలు ప్రజలకు మానసిక శాంతిని కలిగిస్తాయని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు.

### సుడా పరిధిలోని అభివృద్ధి పనులను

# ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలి

**- సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కమీషనర్ (వైస్ చైర్మన్) ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్**

శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పరిధిలోని అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్కునేలా చర్యలు తీస్కోవాలని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కమీషనర్ (వైస్ చైర్మన్) ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని సుడా కార్యాలయంలో మంగళవారం రోజు నగరపాలక సంస్థ, సుడా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం 5.10 కోట్ల నిధులకు సంబంధించిన 59 అభివృద్ధి పనుల పై చర్చించారు. పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... సుడా పరిదిలోని గ్రామాల్లో 5. కోట్ల 10 లక్షల నిధులతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన వివిధ రకాల 59 అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని... పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, సుడా ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టి ఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జూలై 2026 నాటికి ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద వి.ఐ.పి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకలను చట్టానికి లోబడి ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోండి...

**- డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10:00 గంటల నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:** న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కానీ చట్టానికి లోబడి మాత్రమే వేడుకలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ప్రజలు డిసెంబర్ 31న జరుపుకునే వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని చెప్పారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించ బడుతుందని తెలిపారు. అర్ధరాత్రి 12.30 గంటల లోపు వేడుకలను ముగించుకోవాలని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వా హకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు.




న్యూ ఇయర్ వేడుకల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరిం చారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధమని తెలిపారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. డిసెంబర్ 31 రాత్రి 10:00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వారి వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్‌ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని గుర్తు చేశారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచా లని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరి ంచాలని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# యూరియా సరఫరా నిరంతరం పర్యవేక్షించాలి

**- ప్రతిరోజు సరఫరా, నిల్వల నివేదిక సమర్పించాలి - రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దు**

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మండల, క్లస్టర్ స్థాయిలో వ్యవసాయ అధికారులు ప్రతిరోజు యూరియా సరఫరాపై పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక సహకార సంఘాల అధికారులతో యూరియా నిల్వలు, సరఫరా, వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వ పథకాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలోని ప్రైవేటు డీలర్లు, మార్క్ ఫెడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాముల్లో నిల్వలను, భవిష్యత్తు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4246 మెట్రిక్ టన్నుల యూరి యా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుత అవసరానికి యూరియా




నిల్వలు సరిపోతా యని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. రైతులు యూరియా సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలని అన్నారు. రైతులు యూరియా సరఫరాలో ఏవైనా సమస్యలు ఎదుర్కుంటే మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు ఎరువుల నిల్వలు, అమ్మ కాల వివరాలు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని అన్నారు. పీఎం సమ్మాన్, ఫసల్ బీమా, పీఎం కిసాన్ యోజన, కృషి విజ్ఞాన కేంద్రం, ధాన్యం కొనుగోలు తదితర అంశాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సమావేశ ంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మం డల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాల బాధ్యులు, మార్కె టింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలకు కరీంనగర్‌లో భారీ బందోబస్తు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీం నగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు, ప్రజల భద్రత కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 తెల్లవారుజాము వరకు ప్రత్యేక పెట్రోలింగ్, పికెట్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలు మోహరించనున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అతివేగం, ట్రిపుల్ రైడింగ్, ప్రమాదకర డ్రైవింగ్, ఈవ్ టీజింగ్, బహిరంగ గొడవలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. డీజే సౌండ్ సిస్టమ్స్, బాణసంచా వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించామని, హోటళ్లు, బార్లు నిర్ణీత సమయానికే మూసివేయాలని సూచించారు. ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే డయల్ 100 లేదా 8712670744 / 8712670745 నంబర్లకు సమాచారం అందించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.



## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**



మండలం లోని నల్లగొండ, తిప్పయపల్లి గ్రామాలలో పశువైద్య వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు గ్రామాలలోని గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ గ్రామ సర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,తిప్పయపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్, గొర్రెల, మేకల పెంపకం దారులు, గ్రామ ప్రజలు పశు వైద్య సిబ్బంది విఎ రాజేశం, రేగుల మహేష్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎపిడి సత్యనారాయణ

**- నేమ్ బోర్డ్స్ పెట్టించాలని ఆదేశాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా ఉపాధి హామీ ఎపిడి కొమ్మెర సత్య నారాయణ మంగళవారం రామగిరి మండలంలో పర్యటించారు. బేగంపేట, నాగేపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. బేగంపేట గ్రామంలో రూ. 1.84 లక్షలతో నిర్మించిన క్యాటల్ షెడ్, నాడెం కంపోస్ట్ షెడ్ లను, అజోల గడ్డి పెంపకాన్ని పరిశీలించారు. నాగేపల్లి లో అవెన్యూ ప్లాంటేషన్ పనులను తనిఖీ చేశారు. ప్రతి పని వద్ద నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దని అన్నారు. ఈయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ మల్క అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్ లు నగేష్, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటను పరిసర గ్రామాలతో కలిపే పాత మార్గాల పునరుద్ధరణ చేయండి

**- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ఉప సర్పంచ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామాన్ని పరిసర గ్రామాలకు అనుసంధానించే పాత దారులను గుర్తించి, వాటిని బయటకు తీసి వినియోగంలోకి తీసుకురావాలని బేగంపేట సర్పంచ్ మంతెన చంటి, ఉప సర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి మంగళవారం రామగిరి తహసీల్దార్ పార్నంది సుమన్‌కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాలక్రమేణా మూసుకుపోయిన ఈ పాత మార్గాల వల్ల గ్రామ ప్రజలు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మార్గాలు తిరిగి అందు బాటులోకి వస్తే వ్యవసాయ పనులు, అత్యవసర సేవలకు ఎంతో ఉప యోగపడతాయని తెలిపారు. ఈ అంశంపై తహసీల్దార్ సుమన్ సమ గ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఆర్జీ-3 జిఎం సుధాకరరావు కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-2 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31వ తేదిన ఉద్యోగ విరమణ పొందనున్న ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు ని ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, కార్యాలయ అధికారులు ఆత్మీయ సన్మానం కావించారు. ఈ సందర్భంగా జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ పదవి అనంతర జీవితం సుఖ సంతోషాలతో గడపాలని, వారి సలహాలు సంస్థ కు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాముడు, అధికార ప్రతినిధి అరవింద్, ఐఈడీ చంద్రశేఖర రావు, సివిల్ డీజీఎం బాలరాజు, పర్చేస్ డిజిఎం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ డీజీఎం రామచంద్ర, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, నెహ్రూ, శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, రాజాజీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం - కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర సమీక్షా సమావేశం**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారులకు తెలిపారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన మంగళవారం నవంబర్-2025 నెలకు సంబంధించిన సమగ్ర నేర సమీక్షా సమావేశం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించబడింది. ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్ లోని శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రాబోయే నూతన సంవత్సర వేడుకల



భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు.2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు. సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, 'సీఐఆర్' (%జజు×=%) పోర్టల్ వినియోగం, సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఎన్.డి.పి.ఎస్ (%చీణూూ%) చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ప్రజావాణి, పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు.?ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ , అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు , ఏసీపీలు శ్రీనివాస్ , మాధవి , విజయకుమార్ , వెంకటస్వామి , సతీష్ కుమార్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంబిఅసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా డబల్ బెడ్రూంలు

**- బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి.ఆ ప్రాంతమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టింది.బిఆర్ఎస్ ప్రభుత్వం శాంతినగర్ ప్రాంతంలో కోట్ల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి.పిచ్చి మొక్కలతో పేరుకుపోయి,గంజాయి,వ్యభిచారాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన చేపట్టారు.ఈ ఇళ్లను స్వయంగా పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిర్మించిన ఇళ్లు నిర్లక్ష్యానికి గురవడం ప్రజాధనానికి ఘోరమైన అవమానమని అన్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లలో ఎలక్ట్రికల్ వైర్లు,మోటార్లు,ఐరన్ సామాగ్రి దొంగలపాలవుతుండగా,ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.సిరిసిల్ల పట్టణ శివారులో అత్యంత ఖరీదైన స్థలంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం జరిగినవి అంతకు ముందు ఇదే స్థలంలో ఎస్సీ కులస్తులకు నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరగా వాటి స్థానంలో ఈ డబల్ బెడ్ రూమ్ లను నిర్మించారు.ఇప్పుడు వాటిలాగే శిథిలావ్యస్థకు చేరుకునేయని అన్నారు.అర్హులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ,ఇప్పటి వరకు ఆ ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారని కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వారందరికీ ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతుందని దుమాల శ్రీకాంత్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్,మోర రవి,నరసయ్య,దూడం సురేష్, చిలగాని శ్రీనివాస్,కంబోజి శ్రీధర్, అంకారపు రాజు,వర్ణాల శేఖర్ బాబు, అభి, కనుకయ్య, దేవరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మద్యం అమ్మకాలను నియంత్రించాలంటూ ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

మద్యం అమ్మకాలపై నియంత్రణ విధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిమిట్ రూములపై చర్యలు తీసుకోవాలని,బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎఫ్టీయూ న్యూ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.సిరిసిల్ల పట్టణంలోని ఎక్సైజ్ ఆఫీసు ముందు ఏఐఎఫ్టీయూ న్యూ,పిఓడబ్ల్యూ, ఎర్రజెండా బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వాన తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ వాటిపై అచ్చే ఆదాయంతోనే




ప్రభుత్వాన్ని నడిపించారని,రాష్ట్రంలో చీఫ్ లిక్కర్ ఏరులై పారిందన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తాం క్రమేపి మద్యం అమ్మకాలపై నియంత్రణ కొనసాగించి మద్యపాన రహిత రాష్ట్రంగా మారుస్తామని చిలక పలుకులు పలికిన కాంగ్రెస్ నాయకులు తీరా విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారని ఆరోపించారు.వాడ వాడల బెల్ట్ షాపులు పెట్టి యువతను తప్పుదోవ పట్టిస్తూ సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని దశరథం ఆరోపించారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని వీటన్నింటిపై ప్రభుత్వ నిఘా కరువైందన్నారు.మద్యంపై వచ్చిన డబ్బులతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ భామనుల రవీందర్,ఎర్రజెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూర్య,పిఓడబ్ల్యూ స్త్రీ సంఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకురాలు పెద్దోళ్ల సంగీత జక్కని త్రివేణి,గుజ్జె దేవదాసు,ఆకలి సత్తయ్య, పంతం సుజాత,గడదాస్ లతా,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# సహకార రంగానికి' కొండూరు ' చేసిన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం

**- డిసిసిబి చెర్మన్ గా సేవలందించిన కొండూరు రవీందర్ రావు ను అభినందించిన కెసిఆర్**

**సూర్య గంభీరావుపేట**



గత 20 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ( డిసిసిబి ) చైర్మన్ గా సేవలందించి, సహకార రంగాన్ని విశేషంగా అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కొండూరు రవీందర్ రావు ను మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అభినందించారు. మంగళవారం హైదరాబాద్ నంది నగర్ లోని తన నివాసంలో కెసిఆర్ ను కొండూరు మర్యాదపూర్వకంగా కలిశారు. సహకార రంగంలో ఆయన అందించిన సుదీర్ఘ సేవలు అమలు చేసిన సంస్కరణలను, కరీంనగర్ డిసిసిబి ని ఆదర్శ సంస్థగా నిలిచిన తీరును కేసీఆర్ కొనియాడారు. నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకును లాభాల బాటలో నడిపించి, రైతులు స్వయం సహాయక సంఘాలు చిన్న వ్యాపారులకు బలమైన ఆర్థిక అండగా నిలిపిన ఘనత కొండూరు రవీందర్ రావుకు దక్కుతుందని కెసిఆర్ ప్రశంసించారు. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# నాగేపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలి

**- ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ కి సన్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ని నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ని శాలువాతో సన్మానం చేశారు. గ్రామంలోని సి-బ్లాక్ లో ముండ్లపోదలు, బ్యాక్ వాటర్, స్మశాన వాటిక వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాగేపల్లి సి-బ్లాక్ లో ఉన్న సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్, గద్దల శంకర్, కాట అనిల్, నక్క హర్షవర్ధన్, పోలు రమేష్, కన్నూరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని బొమ్మెన గ్రామంలో మంగళవారం ఆయిల్ పామ్ తోటలను రైతులతో పాటు వ్యవసాయాధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలో మొక్కల ఆకులను తొలగించవద్దని, అలా చెస్తే దిగుబడి తగ్గుతుందని పేర్కొన్నారు.రైతు మామిడి కాశన్న ఆయిల్ పామ్ తోటలో పరాగ సంపర్కం కోసం కీటకాలను వదలటం జరిగిందని తెలిపారు. నత్రజని, బోరాన్ లోపం గమనించడం జరిగిందని దాని నివారణకు ఒక మొక్కకు 400 గ్రాముల యూరియా, బోరాన్ లోప నివారణకు ఒక మొక్కకు 100 గ్రాముల బోరాన్ వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎ ఇ వో మౌనిక, రెట్కతులు మామిడి ప్రసాద్, జక్కుల రాజు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ.

**సూర్య జగిత్యాల**

నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ బాధ్యులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్య క్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఓటరు జాబితా పనుల్లో అధికారులు

## - హుజురాబాద్ లో పెరిగిన మహిళ ఓటర్లు

**సూర్య, హుజురాబాద్**

త్వరలోనే రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ముసాయి దాలను సిద్ధం చేయాలని ఆదేశించడంతో మున్సిపల్ అధికారులు ఓటరు జాబితా పనుల్లో తలమునుకలగా ఉన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ లో మహిళా ఓటర్ల సంఖ్య పురుషులకన్నా పెరిగింది. నూతన ఓటర్ల జాబితా ప్రకారం హుజురాబాద్ లో ఓటర్ల సంఖ్య 29,599 కాగా ఇందులో పురుషులు 14,395, మహిళలు 15,200 నమోదయ్యారు. ఇతరులు నలుగురు ఉన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీకి 2019లో ఎన్నికలు జరగగా అప్పుడున్న జనాభా ప్రకారం ఓటర్ల సంఖ్య 25,406 ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో హుజురాబాద్ పట్టణంతో పాటు ఇప్పల నర్సింగాపూర్, బోర్నపల్లి, కొత్తపల్లి, దమ్మక్కపేట గ్రామాలు విలీనమయ్యాయి. దీంతో హుజురా బాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు అయ్యాయి. హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డుల్లో 30వ వార్డు, 3వ వార్డులు 930 ఓట్లతో అత్యధిక ఓట్లు కలిగిన వార్డులుగా ఉండగా, 767 ఓట్లు కలిగి 16వ వార్డు తక్కువ ఓట్లు కలిగిన వార్డుగా ఉంది. హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి మొదట జనరల్ కు కేటాయించగా, రెండవసారి జనరల్ మహిళ కు కేటాయించారు. కాగా ఈసారి చైర్మన్ పదవి ఎస్సి కేటగిరికి కేటాయిస్తారని ఊహాగానాలు వస్తున్నాయి. కాగా రిజర్వేషన్ల మార్పులు, చేర్పులు ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఉంటాయని అధికారులు తెలుపుతున్నారు. గతంలో ఉన్న వివిధ వార్డుల్లో ఓట్ల సంఖ్య పెరగవచ్చని తెలుస్తుంది. ఏది ఏమైనా అధికారులు ఓటరు జాబితా ముసాయిదాలు తయారు చేస్తుండడంలో హుజురాబాద్ పట్టణంలో రాజకీయ వేడి పెరిగిందని చెప్పవచ్చు.




## పంచాయితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీకి సంబంధించిన ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేసి వచ్చిన మొత్తాన్ని తన వ్యక్తిగత అవసరాల కొరకు వినియోగించినందుకు అతనిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య కి సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొము రయ్య వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గత కొన్ని రోజులుగా విధులు నిర్వహిస్తూ గ్రామ ప్రజల నుండి ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు చేసి, ఆ వచ్చిన మొత్తాన్ని తను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు మాకు సమాచారం అందిందని తెలిపారు.సుమారు రూ.8లక్షలు అప్పులు ఉన్నట్లు చూపిస్తున్నాడని తెలిపారు. గ్రామ ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల మొత్తం గ్రామ అభివృద్ధి కొరకు, ఇతర ప్రభుత్వ ఫలాల కొరకు మాత్రమే వినియోగించాల్సి ఉండగా, పన్నులను దుర్వినియోగం చేయడం చట్ట విరుద్ధం, ప్రజల నమ్మకానికి విరుద్ధం అని అన్నారు. దీనివల్ల గ్రామపంచాయతీకి తీవ్రంగా ఆర్థికంగా నష్టం జరిగిందన్నారు.కావున రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి తగు చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డు సభ్యులు కాల్వ రజిత-శ్రీనివాస్,వార్డు సభ్యులు కన్నూరి శశికుమార్, పుల్లెల సుమన్ పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో ని వెంకటేశ్వర ఆలయం, మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో,రామాజీపేట శ్రీ సీతారామ చంద్ర దేవాలయం,భూపతి పూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం,మూటపల్లి,అల్లీపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారు భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శనం భాగ్యం కల్పించారు.వేకువజామున ఆయా ఆలయాల పండితులు ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామకృష్ణమచార్యులు మాట్లాడుతూ ధనుర్మాసం లో భాగంగా గత 15 రోజుల నుండి పూజలు అందుకుంటున్న స్వామివారు ఈరోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం భక్తులందరూ స్వామివారిని సేవించుకొని వారి అనుగ్రహం పొందడం జరిగిందని, గోదాదేవి రంగనాథుల కృపా కటాక్షం కలగాలని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల భక్తులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు యువకులు పాల్గొన్నారు.




## సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని వినతి

**2సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పనులు చేపట్టే విదంగా చర్యలు తీసుకో వాలని చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అంద జేసారు.అండర్ డ్రైనేజ్,సిసి రోడ్లు నిర్మించాలని, వీది దీపాల సమస్యలు, మంచినీటి వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లు కొట్టి వేయడం, సెంట్రల్ లైటింగ్, సీసీ కెమెరాలు లేక నేరాల సమస్యలు ఎక్కువగా ఉందని విన్నవిం చారు.చొప్పదండి పట్టణం లో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసు పత్రి లో పోస్టుమార్టం భవనాన్ని చుట్టు పక్కన ఉన్న స్థానికులకు ఇబ్బంది కలగకుండా నిర్మించాలని కోరారు. పట్టణంలో అంతు చిక్కని వ్యాదితో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్, జిల్ల కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,జిల్ల కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శంకర్,సీనియర్ నాయకులు సంగ నరేష్,జిట్ట కుమార్,చల్ల అనూష్,జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మాస్టర్ ప్లాన్,లే అవుట్ ప్రకారం ప్లాట్ అమ్మకాలు ,నిర్మాణాలు చేపట్టాలి.

**సూర్య జగిత్యాల**

.జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రియల్ వ్యాపారులు పట్టణ అభివృద్ధి కి సహకారం అందించాలనీ, మాస్టర్ ప్లాన్,లే అవుట్ ప్రకారం ప్లాట్ అమ్మకాలు చేపట్టి,నిర్మాణాలు చేపట్టాలన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం శర వేగంగా విస్తరిస్తుంది. 2021 లో మాస్టర్ ప్లాన్ తీర్మానం చేయటం జరిగిందనీ, కొందరు అసత్య ప్రచారాలు చేసి రైతులను రెచ్చగొట్టి 2023 మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ అమలు కాకుండా చేశారన్నారు. యావర్ రోడ్డు 100ఫీట్ల చేయటం జరిగింది.నూతన నిర్మాణాలు 100ఫీట్ల లో చేపడుతున్నారనీ తెలిపారు. జగిత్యాల పట్టణం లో 121 సర్వే నంబర్ లు 12జోన్ల మార్పు చేయటం ద్వారా చట్ట బద్ద అనుమతులు వస్తున్నాయనీ. జగిత్యాల పట్టణం అభివృద్ధి లో అధికారులు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు.

## చోరీ కేసులో పట్టుబడిన నిందితుల అరెస్టు

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలోని మహాలక్ష్మి మొబైల్ షాప్ లో9 సెల్ ఫోన్‌లను, కోరుట్ల పట్టణంలో 2 మోటార్ సైకిల్ లను గత బుధవారము, శనివారము రోజులలో దొంగతనానికి పాల్పడిన పడాల దినేష్25, అర్షద్ ఖాన్ 29, పిట్టల అరవింద్ 22, జగదీశ్వర్24, నలుగురు నిందితులను మేడిపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకొనగా నిందితుల నుండి9 సెల్ ఫోన్ లను,2 మోటార్ సైకిల్ లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి మంగళవారం రోజు రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నిందితులను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్ లు పురుషోత్తం, నాగరాజు లను మెట్పల్లి డి.ఎస్.పి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు లు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన మిడిదొడ్డి సంపత్ ఇటీవల అకాల మరణం చెందారు. మంగళవారం సంపత్ కుటుంబానికి జాఫర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ నసీరుద్దీన్ 25 కిలోల బియ్యాన్ని అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే నిరుపేద కుటుంబం అయినా వీరికి దాతలు సహకరించి చేయూతని ఇవ్వాలని కోరారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా దార సురేష్ ఏకగ్రీవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా దార సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మద్రి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బూస అశోక్ యాదవ్, రేణికుంట్ల శ్యామల, ప్రధాన కార్యదర్శిగా తోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా శ్రీలత రాంబాబులు ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కార్యవర్గ సభ్యులు బైరెడ్డి రమణారెడ్డి, రామంచ సంపత్, సప్పి మాధవి, చర్లపల్లి శ్రీనివాస్ లు హాజరయ్యారు.

## శివకేశవ ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, చొప్పదండి**



శివకేశవ ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శివకేశవ స్వాముల కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకరచార్యులు, మురళి చార్యులు, రాఘవులు ఆధ్వర్యంలో ఉత్తర ద్వారా దర్శనం పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూసాల భూమేశ్-వసంత దంపతులు పుస్తెమట్టెలు పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. శివకేశవ స్వాముల దర్శనానికి భక్తులు పోటెత్తారు.నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్,క్రబ్ అద్యక్షులు కస్తూరి వెంకటేశం, సెక్రటరీ ఐట్ల మల్లేశం, కోశాధికారి సిరిపురం తిరుపతి, దూస రాము, తాటిపెల్లి అంజయ్య, మామిడాల నిరంజన్, చైర్మన్ గుర్రం నీరజారెడ్డి, బలిజ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సెక్రటరీ బచ్చు వంశీ కృష్ణ దాతృత్వం

### - పాలిటెక్నిక్ కళాశాలకు వాటర్ కూలర్ అందజేత

**సూర్య, వేములవాడ**




వేములవాడ లయన్స్ క్లబ్ సెక్రటరీ బచ్చు వంశీ కృష్ణ దాతృత్వాన్ని చాటుకున్నాడు. అగ్రహారం శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం వాటర్ కూలర్ ను అందజేశారు. కళాశాలకు వాటర్ కూలర్ ఇవ్వడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బచ్చు వంశీ కృష్ణకి కళాశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా బచ్చు వంశీ కృష్ణ చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.

# ఉత్తర ద్వారం గుండా శ్రీమన్నారాయణను దర్శించుకున్నా భక్తులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

శేషతల్పంపై శయనించి విష్ణువును దర్శించు కోవడానికి వైకుంఠానికి ముక్కోటి దేవతలతో పాటు స్వామి వారు భూలోకానికి వచ్చే శుభ సందర్భం ఇది.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించు కుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ముక్కోటి ఏకాదశి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. తెల్లవారి నుండి భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలో పలు దేవాలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆ శ్రీమన్నారాయణ దర్శించుకున్నారు.వైకుంఠ ఏకాదశి అనేది హిందూ పండుగ,ఇది విష్ణువు ఆరాధనకు అంకితం చేయబడింది.ఇది ధనుర్మాసంలో శుక్ల పక్ష ఏకాదశి రోజున జరుపుకుంటారు.ఈ రోజున విష్ణువు వైకుంఠ ద్వారాన్ని తెరిచి,తన భక్తులకు దర్శనం ఇస్తాడని నమ్ముతారు.ఈ రోజున ఉపవాసం ఉండి, విష్ణువును ఆరాధిస్తే,మోక్షం లభిస్తుందని నమ్ముతారు.



వైకుంఠ ఏకాదశి రోజున విష్ణువు 33 కోట్ల దేవతలతో భూమికి వచ్చి,భక్తులకు దర్శనం ఇస్తా డని నమ్ముతారు.ఈ రోజున ఉత్తర ద్వారం నుండి విష్ణువును దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు. పవిత్ర మైన రోజున సిరిసిల్ల శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా సాగాయి.స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకొని పునీతులయ్యారు.ఈసారి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భారీ ఏర్పాట్లు చేశారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ వెనుక భాగంలో అనంతపద్మనాథ స్వామి విగ్రహంతో పాటు భారీ మంటపాన్ని ఏర్పాటు చేశారు.భక్తులు ఆ శ్రీమన్నారాయణను దర్శించుకోవడానికి బారికెట్లను ఏర్పాటు చేశారు.నభూతో నా భవిష్యత్తు అన్నట్లు ఏర్పాట్లు చేశారు.తిరుమల క్షేత్రంలో ఉన్న విధంగా భక్తులు స్వామివారిని 7 ద్వారములు దాటి దర్శించుకునేలా ఏర్పాటు చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య స్వామివారిని ఉత్తర ద్వారం వద్ద ఉదయం మూడు గంటలకు ప్రతిష్ఠించి భక్తులకు దర్శనాలను కల్పించారు.వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణ మధ్య క్యూలైన్లో నిలబడి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులందరూ దర్శించుకున్న అనంతరం స్వామివారిని దేవాలయం మాడవీధుల గుండా ఊరేగించారు. గోవింద నామ స్వరాల మధ్య స్వామివారు పల్లకిపై పురవీధుల గుండా ఊరేగారు.

## ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి

**- మరిమడ్ల అటవీ ప్రాంతంలో ఘటన - మానాల చింతామణి తండాలో విషాదం**

**సూర్య, కోనరావుపేట**



ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ కిందపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల అటవీ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం చింతామణి తండాకు చెందిన గుగులోతు గంగాధర్ (22) స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ కుటుంబంలో కలిసి జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మానాల దేగవత్ తండాకు చెందిన దేగవత్ వినోద్ కు చెందిన ట్రాక్టర్ పై మైనర్ డ్రైవర్ దేగవత్ చరణ్ తో కలిసి ఇసుకను తీసుకువచ్చేందుకు కూలిగా వెళ్ళాడు. సోమవారం అర్ధరాత్రి కోనరావుపేట మండలం మరిమడ్ల లోని ఏకలవ్య గురుకుల పాఠశాల సమీపంలోని ఒర్రెలో ఇసుకను నింపి తరలిస్తుండగా ట్రాక్టర్ ఇంజన్ ట్రాలీ మధ్యలో చాసిస్ పై. నిలబడి ఉన్న గంగాధర్ ట్రాక్టర్ డ్రైవర్ దేగవత్ చరణ్ అతివేగంగా నిర్లక్ష్యం నడపడంతో కిందపడ్డంతో ట్రాక్టర్ ట్రాలీ ఎక్కి తీవ్రగాయాలపాలయ్యాడు. అదే ఇసుక ట్రాక్టర్ లో గాయాలైన గంగాధర్ ను తండాకు తీసుకెళ్ళగా అక్కడికి వెళ్ళేలోపే మృతిచెందాడు. ట్రాక్టర్ యజమాని మైనర్ కు ట్రాక్టర్ ఇచ్చి డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడం వల్లే తన కుమారుడు మృతి చెందాడని మృతుని తండ్రి గుగులోతు సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## సింగరేణి అధికారులు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం...?

**- పి.ఆర్.పి ఇవ్వనందుకు నిరసనగా...**


**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి అధికారులు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. సింగరేణి అధికారుల సంఘం ప్రతినిధులు రామగు ండం సిఎంఓఏఐ కార్యాలయంలో పి.ఆర్.పి సమస్య పై,అత్యవసర సమావేశం కావడం జరిగింది.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో, మన సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావించవలసింది గా కోరుతూ అధికారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. అలాగే మన సమస్యల పరిష్కారం కొరకు ఇప్పటికే ఎన్నో సార్లు ఎన్నో విధాలుగా ప్రయత్నించి, ప్రజా ప్రతినిధులను కలవడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న క్రమంలో మన సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించడం కొరకు, అసంతృప్తిని తెలియ పరుచుట కొరకు, నూతన సంవత్సర సెలబ్రేషన్స్ బహిష్కరించాలని నిర్ణయించారు.

## శ్రీమద్రామాయణ ప్రవచన జ్ఞాన యజ్ఞం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ లోని చైతన్యపురి కాలనీలో రాగంపేట ఆర్యవైశ్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ నలుమాచు మనోహర్ స్వగృహం నందు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ ,భూశంకర శర్మ, విశ్వనాథ్ శర్మలచే శ్రీమద్రామాయణ ప్రవచన జ్ఞాన యజ్ఞం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జనవరి 17వ తేదీ నుండి 23 వ తేదీ వరకు టిటిడి కళ్యాణ మండపం కరీంనగర్ నందు లోక కళ్యాణార్థం జరగబోయే రామాయణ ప్రవచన జ్ఞాన యజ్ఞం పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ కరీంనగర్లో నలుమాచు మనోహర్ ఆధ్వర్యంలో శ్రీమద్రామాయణ జ్ఞాన యజ్ఞం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించవచ్చునని రామాయణం వినాల్సినటువంటి ఇతిహాసము అని అన్నారు ఈ కార్యక్రమంలో నలుమాచు మనోహర్, నలమాచు చంద్రశేఖర్, నలుమాసు సుదర్శన్, రామకృష్ణ హరిప్రసాద్ ,మల్లేశం ,అమర్ సుధాకర్ ,వేణు ,భూపతి ,మురళి నలమాచు రాద,అల్లాడి రాధిక సంస్థ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.ధార్మిక బంధవులు తామంతా అధిక సంఖ్య లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.



## సైదాపూర్ పి.హెచ్.సి ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

**సూర్య, హుజురాబాద్/సైదాపూర్**



సైదాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, పిఓఎన్సిడి డాక్టర్ ఉమాశ్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పి. హెచ్.సి లోని హాజరు రిజిస్టర్ లు,అవుట్ పేషెంట్ రిజిస్టర్ లు, ఇతర రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ఎన్.సి.డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఈసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీ నింగ్ 100 శాతం పూర్తి చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందులను, ఫార్మసీ స్టోర్ లో ఉన్న మందులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బందితో జరుగుతున్న ప్రసవాల గురించి సమీక్ష చేశారు. సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే మండలానికి రెండు ఫోరం లు

**- కాంగ్రెస్ ఫోరం అధ్యక్షులుగా రొండ్ల రాజేశ్వరి**

**- బిఆర్ఎస్ ఫోరం అధ్యక్షులుగా తోట శ్రీనివాస్**

**సూర్య, మల్లాపూర్**

ఒకే మండలానికి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా పోటాపోటీగా ఇరువురిని ప్రకటించిన ఘటన మల్లాపూర్ మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా గెలిచిన వారిలో స్వతంత్ర అభ్యర్థులు కూడా వున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఫోరం 13మందితో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా రొండ్ల రాజేశ్వరి ని ప్రకటించిన కొద్ది క్షణాల్లోనే బిఆర్ఎస్ నుండి మండల ఫోరం అధ్యక్షులుగా తోట శ్రీనివాస్ ని ఎన్నుకున్నట్లు సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతున్న పత్రాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే కాంగ్రెస్ విడుదల చేసిన పత్రంలో, బిఆర్ఎస్ విడుదల చేసిన పత్రంలోనూ వాల్గొండా తండా సర్పంచ్ సంతకం వుండటం పలు అనుమానాలకు తావిచ్చినట్లైంది. ఏదిఏమైనా ఏమైనప్పటికీ ఒకే మండలానికి ఇద్దరిని ఫోరం అధ్యక్షులుగా విడివిడిగా ప్రకటించటం ఆయా గ్రామాల పాలకవర్గాలను, మండల ప్రజలను అయోమయానికి గురిచేసినట్లైంది.

## నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ శేఖర్‌రెడ్డి**

**సూర్య, శంకరపట్నం**



నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖసంతోషాల మధ్య, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ, వేడుకల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి బాధ్యతాయుతంగా వేడుకలను జరుపుకోవాలని, రాత్రి సమయాల్లో పిల్లలు అనవసరంగా బయట తిరగకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని, ఈ విషయంలో పెద్దలు వారిని చైతన్యపరచాలని కోరారు. డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేకంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి వేళల్లో డీజేలు వాడటం, అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ?శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించి, కొత్త ఏడాదికి ఆనందంగా స్వాగతం పలకాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సమాజంలో పౌరులందరు సమానమే

**- మండల తహసీల్దార్ అంబటి రజిత**

**సూర్య, గంగాధర**



సమాజం లో పౌరులందరు సమానమని వివక్ష చూపితే చట్టరీత్యా బాద్యులవుతారని గంగాధర తహసీల్దార్ అంబటి రజిత అన్నారు. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమము సందర్భంగా మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయములో నిర్వహించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం అనేది నిర్మూలించడం జరిగినదని, సమాజంలో పౌరులు అందరూ సమానమేనని,స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని, పౌరులు అందరూ చట్టాల పట్ల అవగాహన పెంచుకొని తదనుగుణంగా మేధలుకోవాలని, నడుచుకోవాలని,హోటల్ లో రెండు గ్లాసుల విదానంగాని, గుడిలోనికి ప్రవేశ విషయములో గాని వివక్ష చూపవద్దని అలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్ట రీత్యా బాద్యులు అవుదురుని తెలిపారు. ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ దమ్మని రాము, సర్పంచ్ వేముల భాస్కర్ గ, ఏకేపీ ఏపీఎం, ఐసీడీసి సూపర్ వైజర్, పోలీస్ సిబ్బంది, ఎం ఇ వో ప్రభాకర్ రావు, కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,పంచాయతీ సెక్రెటరీ, హాస్టల్ వార్డెన్, ఇతర శాఖల సిబ్బంది,ఉపసర్పంచ్ వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ప్రవీణ్, శ్రీనివాస్, వినయ్ సాగర్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసిల సింహగర్జన సమరభేరిని విజయవంతం చేయాలి

## - ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో జనవరి 11న లక్ష మందితో, రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడిల సంఘాలతో ఏర్పడిన రాష్ట్ర ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి ఓసి ల సింహగర్జన సమరభేరి సభను జయప్రదం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తో పాటు పలువురు ఓసి ఐకాస రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.జనవరి 11న వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభ ఏర్పాట్లపై మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశంలో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడిల సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలాడి రామారావు తో పాటు రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు నిట్టూరి సతీశ్ శర్మ, ఐకాస రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగల తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ ఓసిలందరూ ఐకమత్యం తో ఉంటేనే తమ హక్కులు కాపాడుకోగలమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనువ్వబోమని హెచ్చరించారు.ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు ఈ క్రింది డిమండ్లను ఉంచాం. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ రాష్ట్ర స్థాయిలో చట్ట బద్ధత గల ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి.ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హత మార్కులను 90 నుంచి 70 కి తగ్గించాలి. ఈడబ్లూఎస్ అభ్యర్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో వయో పరిమితిని పెంచాలని, ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి ఎలాంటి షరతులు లేకుండా 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని. ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితిని 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు నిరుపేద ఓసి విద్యార్థులకు వర్తింప చేయాలనే డిమండ్ల తో జనవరి నెల 11 న లక్ష మంది ఓసి సామాజిక వర్గీయుల తో రాష్ట్ర స్థాయి ఓసి ల సింహగర్జన సభ ను హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్నామని పార్టీలకతతంగా రెడ్డి, వైశ్య, వెలమ బ్రాహ్మణ కమ్మ, మార్వాడి లందరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పోలాడి రామారావు, ఐకాస నాయకులు కోరారు. ఈసందర్భంగా ఓసిల సింహగర్జన సమరభేరి సభకు సంబంధించిన గోడ ప్రతులను, కరపత్రాలను సమావేశంలో ఐకాస నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు నిట్టూరి సతీశ్ శర్మ తో పాటు వంగల తిరుపతి రెడ్డి, నాయకులు యాంశాని రాఘవులు, పెద్దిరెడ్డి వీరారెడ్డి, సుదాటి కరుణాకర్ రావు ,కాల్వ రాధా కృష్ణ రెడ్డి, కొలేటీ అశోక్, వద్లూరి రాజేశ్వర రావు, వివిధ మండలాల ఐకాస నాయకులు హాజరయ్యారు.

## రెండున్నర సంవత్సరాలు అందరూ సహకారంతో ఆర్జీ-3 జిఎంగా విధులు నిర్వహించాను

- జిఎం నరేంద్ర సుధాకరరావు

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి ఆర్జీ-3 డివిజన్లో అందరి సహకారంతో జిఎం గా విధులు నిర్వర్తించానని జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. మంగళవారం రామగిరి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన అనుభూతులను వివరించారు. బుధవారం రోజున ఆయన పదవీ విరమణ పొందుతున్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, పాత్రికేయులు, యూనియన్ నాయకులు, అధికారులు, కార్మికులు, భూనిర్వాసితులు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసుల సహకారంతో సింగరేణి ప్రాంతంలో పని చేసానని అన్నారు. ముఖ్యంగా ఓసీపీ-2 విస్తరణ కోసం 88 ఎకరాల భూసేకరణ పూర్తి చేసానని, మరో 440 ఎకరాలకు ప్రతిపాదనలు అందించడం, రామగుండం మెగా కోల్ మైన్ కొరకు పబ్లిక్ హియరింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. రాజాపూర్, లద్నాపూర్ ప్రాంతంలో ఆర్ అండ్ బి పనులు చేయడం జరిగిందన్నారు. ఆర్జీ-3 డివిజన్ తనకు ఎంతో అనుభూతిని ఇచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని, ఈ ప్రజలను ఎప్పటికి మర్చిపోలేనన్నారు.

## "రాష్ట్రస్థాయి"లో శ్రీ" ప్రగతి" విద్యార్థులు.

- రాష్ట్రస్థాయిలో 3వ స్థానం సాధించిన విద్యార్థులు

సూర్య రామడుగు



కరీంనగర్ పట్టణ కేంద్రంలో కళాభారతిలో మిలినియం శ్రీను డాన్స్ అకాడమీ 25వ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్తాయి నృత్య పోటీలు నిర్వహించారు.. రామడుగు మండలం గోపాల్ రావు పేట శ్రీ ప్రగతి పాఠశాలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు గ్రూప్ క్లాసికల్ గ్రూప్ ఫోక్ డ్యాన్స్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో రెండు విభాగాలలో 3rd బహుమతులను సాధించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా ఛైర్మెన్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. బహుమతులను సాధించిన విద్యార్థులనుపాఠశాల డాన్స్ మాస్టర్ దాసరి అజయ్ సహకారం అందించిన తేలు రజని, గంగ, జలజ, రజని, ఉపాధ్యాయులు అందరిని పాఠశాల యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపల్ మునీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి భూమయ్య, తిరుపతి గౌడ్, రాజు అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

- గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్ రావు

సూర్య యైటింక్లయిన్ కాలనీ



8వ కాలనీ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజలను ఉద్దేశించి గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్ రావు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మైనర్లపైతో పాటు వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లతో వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.గుంపులు గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేస్తూ తిరగరాదని, వాహనాలతో ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ (DJ) ఏర్పాటు చేయరాదని, ప్రజలను భయాందోళనకు గురిచేసే విధంగా క్రాకర్స్ కాల్చరాదని సూచించారు.సాయంత్రం నుంచి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఏదైనా అవాంఛనీయ సంఘటన లేదా భద్రతా సమస్య ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు లేదా 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## స్నేహిత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

- సర్పంచులు వీర్ల నర్సింగరావు అంజని కుమార్

సూర్య రామడుగు

స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని సర్పంచులు వీర్ల నరసింగా రావు అంజనీ కుమార్లు సూచించారు. మంగళవారం రామడుగు మండలం వెలిచాల వెదిర గ్రామాలలో జెడ్పి ఉన్నత పాఠశాలలో స్నేహిత కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలిచాల వెదిర గ్రామాల సర్పంచులు వీర్ల నరసింహారావు అంజని కుమారులు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రవేశపెట్టిన స్నేహిత కార్యక్రమం వల్ల విద్యార్థులకు విద్యతో పాటు వైద్యం అందుతాయని సూచించారు. విద్యార్థులకు స్నేహిత వల్ల ఒగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగారాని సూపర్వైజర్ సుధారాణి ప్రధానోపాధ్యాయులు రాజమౌళి రాజరాజేశ్వరి గ్రామ కార్యదర్శులు షీ టీం ఏఎస్ఐ అంగన్వాడి టీచర్లు ఐకెపి సిబ్బంది జిపి సిబ్బంది పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శివకేశవ ఆలయం హరి హర క్షేత్రంలో, శ్రీ సీతా రామాలయం, శ్రీకృష్ణాలయం, మీర్జంపేట రామాలయం, జాఫర్ ఖాన్ పేట రామాలయం, మంగపేట రామాలయం, పెగడపల్లి శ్రీకృష్ణలయం, మోట్లపల్లి శ్రీ గణపతి సుబ్రహ్మణ్య స్వామి సీతారాముల యంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజామునే అర్చక పూజారులు ఉత్తర ద్వారం నుండి భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారాలను అర్చక పూజారులు పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయాల్లో హరినామస్మరణ గోవింద నామస్మరణ భజనలతో భక్తుల జయజయనాధాలతో మార్మోగిపోయాయి. అర్చక పూజారులు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. భక్తులు శక్తి కొలది ఆలయాల్లో కానుకలు గుండెలో వేసి పూజారులకు దక్షిణ తాంబూలం సమర్పించారు. ఆలయ కమిటీలు భక్తులకు ఉత్తర ద్వారం దర్శనానికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## జెకె శేఖర్ యాదవ్ చొరవతో అందుబాటులోకి బాడీఫ్రీజర్

సూర్య జూలపల్లి



మండలంలోని పెద్దాపూర్ గత సర్పంచ్ కంకణాల భారతి బాడీ ఫ్రీజర్ గ్రామానికి అందించాలని బిజెపి రాష్ట్ర నాయకులు జెకె శేఖర్ యాదవును కోరిన వెంటనే తన తల్లి జ్ఞాపకార్థంగా పంచాయతీకి అందించారు. సర్పంచు పదవి 5 సంవత్సరాల పూర్తి కాలం అయ్యేంతవరకు పదిలంగా కాపాడారు. ప్రత్యేక అధికారుల పాలనలో సరైన నిర్వహణ లేక బాడీఫ్రీజర్ చెడిపోయింది. ఇటీవల పంచాయతీ కొత్త పాలకవర్గం కొలువుదీరింది. మాజీ సర్పంచ్ భర్త, బిజెపి జిల్లా నాయకులు కంకణాల జ్యోతిబసు బాడీ ఫ్రీజర్ చెడిపోయిన విషయం జెకె శేఖర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి మా హయాంలో సహకరించినట్లే కొత్త పాలకవర్గానికి కూడా సహాయ సహకారాలు అందించాలని బాడీ ఫ్రీజర్ అందుబాటులోకి తేవాలని కోరిన వెంటనే రూ.33 వేలతో మరమ్మత్తులు చేయించి నూతన పాలకవర్గానికి అందించారు.తాను కొనిచ్చిన బాడీ ఫ్రీజర్ చెడిపోయిన విషయం తెలిపిన వెంటనే రిపేరు చేయించి అందుబాటులోకి తెచ్చిన శేఖర్ యాదవ్ ఔదార్యానికి నూతన పాలకవర్గం తరపున సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉపసర్పంచ్ జెల్ల కనకయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్,కల్లెపెల్లి పోచాలు,మహేందర్,స్వామి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంకంపల్లి పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి ప్రభుత్వ పాఠశాలకు కీ.శే.పొల్సాని సంపత్ రావు జ్ఞాపకార్థం ఆయన సతిమణి శ్రీమతి పొల్సాని గీత మంగళవారం ప్రాథమికోన్నత పాఠశాల, అంకంపల్లి విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంకంపల్లి సర్పంచ్ కొత్తూరి లక్ష్మి-మొండయ్య, ఉప సర్పంచ్ తోట రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కర్నెరాజు, సమన్వయకర్త చిలువేరు సదాశివ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన తహసిల్దార్ను సన్మానించిన ఎంఈఓ

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలం తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పుల్లూరు జగదీశ్వర్ రావు డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) సిరిమల్లె మహేష్ సోమవారం శాలువాతో సత్కరించారు.శ్రీరాంపూర్ మండలం తహసిల్దార్గా పనిచేస్తున్న అతి తక్కువ కాలంలోనే డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి రావడం శుభ పరిణామమన్నారు. ఈ పదోన్నతి వారి సేవలకు బహుమానంగా భావిస్తూ ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తహసిల్దార్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్ముందు పై స్థాయి పదోన్నతులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

## - నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు - రాయికల్ ఎస్.ఐ.సుధీర్ రావు

**సూర్య,రాయికల్**

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు.పత్రిక ప్రకటనలో పిల్లలు,పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ,నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి మండల పరిధిలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి,పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,టపాసులు,మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజేలు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని,వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై,వీధి దీపాలపై రాళ్లు వేయడం,అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన,వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలని,మైనర్లకు మద్యం అమ్మకూడదని, బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని,మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని,వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం అన్నారు.ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలన్నారు.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని,శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు ప్రజలు సహకరించాలని కోరారు.2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఎస్సై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని చింతలపల్లి, కరీంపేట గ్రామాల్లో మంగళవారం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పశువైద్య అధికారి డా. మాధవరావు ఆధ్వర్యంలో మొత్తం 2,315 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి గ్రామ సర్పంచ్ చింతల లావణ్య - శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం మెరుగుపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. పశు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ మందుల పంపిణీలో సిబ్బంది సందీప్ కుమార్, అమీర్ ఖాన్, అజహర్, సంతోష్ పాల్గొన్నారు.

## 31 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తాం

**- రికమండేషన్లు పనిచేయవు - కేసులు కడతాం**

**- ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్**

**సూర్య. ఇల్లంతకుంట**




డిసెంబర్ 31 అని యువత మద్యం సేవించి వాహనాలను తనిఖీ లు రాత్రి పూట డ్రంక్ అండ్ డ్రైవ్ లుమండలంలో నిర్వహిస్తామని, కేసులు కడతామని, ఎవరి రికామండేషనులు పనికిరావని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ హెచ్చరిస్తూ తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చిన్న తప్పు కాదని, అది ఇతరుల ప్రాణాలతో ఆడుకునే ప్రమాదకరమైన నేరమని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు అనాధలవుతున్నాయని, అలాంటి ఘటనలను అడ్డుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయంలో ఎవరి మాటలు వినేది లేదని ఇలాంటి విషయాలలో ఎవరు అయిన మద్యలో వచ్చి మా యొక్క సమయాన్ని వృథా చేయడం మంచిది కాదని,కాబట్టి నూతన సంవత్సరం అనేది అందరూ కలసి సంతోషంగా మీయొక్క కుటుంబం తో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. డిసెంబర్ 31 న డీజే లు పెట్టడం,బాణాసంచ పేల్చడం నిషేధం , పోలీసు యాక్ట్ అమల్లో ఉంది కాబట్టి ఎవరు కూడా బహిరంగంగా నూతన సంవత్సర వేడుకలు కార్యక్రమాలు నిర్వహించారాదని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండి మా పోలీసులకు సహకరించాలని 'కోరుతూ మండల ప్రజలకుముందస్తుగా ఎస్సై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వీణవంకలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించబడ్డాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శించుకున్నారు. మండలంలోని నర్సింగాపూర్ హరిహర క్షేత్రంతో పాటు వీణవంక, మామిడాలపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా జరిగగా పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా అర్చకులు ఆలయాల్లో ఉత్తర ద్వారాన్ని తెరిచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. "గోవింద నామస్మరణ" తో ఆలయ ప్రాంగణాలు మారుమోగిపోయాయి. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం కావడంతో, భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**- అంబటి సురేందర్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

ఆపద సమయంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని గంగారం గ్రామ కాంగ్రెస్ ఇంచార్జీ అంబటి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గంగారం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ఈ నిధి ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడెపు కోమల్ రెడ్డి, నల్ల ఈశ్వర్ రెడ్డి, అంబటి పుల్లెందర్ రెడ్డి, కాసం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్, వార్డు మెంబర్లు పొన్నాల శ్రీనివాస్, మడికొండ రాజమల్లు, పుల్లూరి పద్మ, కురుమ యాదవ సంఘం నాయకుడు మెర్గవేన రాజయ్య, యువజన నాయకులు గోపు పుల్లారెడ్డి, కిషన్ రెడ్డి, కాసం శ్రీనివాస్ రెడ్డి, గూడెపు బబ్లు, ఆలేటి సాయితేజ రెడ్డి, ఆలేటి బన్నీ, మిరాల వంశీధర్ రెడ్డి, జక్కుల కుమార్, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతా

**- టిఎన్జీఓ క్యాలెండర్ ఆవిష్కరనలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పాటుపడుతానని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జగిత్యాల జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణతో కలిసి తెలంగాణ జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, అందరి సహకారంతో పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు,జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి,టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి,జిల్లా కార్యదరి నారాయణ,సతీష్ కుమార్, శ్రీను, సృజన, రాజేశం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట సర్పంచ్‌కు ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజును, వార్డు సభ్యులను మండల ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. వార్డు సభ్యులు జుట్టు నరేష్ పత్తి కుంట పల్లె నాయిని శ్రీనివాస్, వంతడుపుల, ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆటో యూనియన్ అధ్యక్షులు సావనపెల్లి రవి, నరేందర్, మల్లేశం, జి తిరుపతి, అంజి, జగన్,పరశారం, రాజు, నారాయణ,డి తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు,

## నూతన సర్పంచులకు సన్మానం

**సూర్య,ఇల్లంతకుంట**



నూతనంగా ఎన్నికైన గాలిపల్లి గ్రామ సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి, పోత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ లను ఇల్లంతకుంట మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, పాక్స్ మాజీ చైర్మన్ గొడుగు తిరుపతి, రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లంకి శ్రీనివాస్, పోత్తూరు మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డిలు కరీంనగర్ పట్టణంలో మంగళవారం సన్మానం చేశారు.

## మోడల్ స్కూల్‌లో స్నేహిత్-2 అవగాహన కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు స్నేహిత్ - 2 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్‌బి జిల్లా అధికారి డా. వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు దైనందిన జీవితంలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమని ఆయన సూచించారు. ఆరోగ్య సూత్రాలను అనుసరించడం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తెలిపారు. సెల్‌ఫోన్ల అధిక వినియోగం వల్ల కలిగే మానసిక, శారీరక సమస్యలను కలుగుతాయని, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు.



# కూరగాయల మార్కెట్ ప్రారంభం.


## - మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్.
## -కొండాపూర్ గాంధీ చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ పునప్రారంభం.

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రారంభించిన కూరగాయల మార్కెట్ ను గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కూరగాయల మార్కెట్ ను సర్పంచ్ మార్కరాజు కుమార్ గౌడ్ ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ కూరగాయల కోసం నిత్యం హుస్నాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని,దీంతో విలువైన సమయంతోపాటు డబ్బులు వృధా అవుతున్నాయని చెప్పారు.మండలంలోని పలు



గ్రామాల నుండి రైతులు ఎంతో ఉత్సాహంతో వారు పండించిన కూరగాయలతో వస్తున్నారని వారికి అండగా నిలవాల్సిన బాధ్యతగ్రామస్తులపై ఉందన్నారు.ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో కూరగాయల మార్కెట్ను పాలకవర్గం సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ వివరించారు. ప్రతి మంగళవారం కొండాపూర్ గ్రామంలో కూరగాయల మార్కెట్ నడుస్తుందని తెలిపారు.గాంధీ చౌరస్తా లో సెంట్రల్ లైటింగ్ ను సర్పంచ్ పున ప్రారంభించటంతో చౌరస్తాలో వెలుగులు విరజిమ్ముతున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,వార్డు సభ్యులు గుడాల ఉమా శ్రీనివాస్,కనగండ్ల సునీల్,శనిగరం రాజయ్య,బింగి మాధవి గణేష్, రెడ్డి అయిలయ్య, బుర్ర తిరుపతి,పైడిపల్లి సుగుణ, గ్రామ ప్రజలు నారగోని శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్,బింగి వెంకటేష్, గంట వెంకటి,బింగి గణేష్ ,కనగండ్ల లింగయ్య,తౌటు సత్తయ్య,బత్తుల రాజు,కనగండ్ల అజయ్,రెడ్డి రమేష్,చీకుట్ల అజిత్,మావురపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో ఘనంగా వైకుంఠ ఏకాదశి

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పండగ వేడుకలను మంగళవారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.దూలూరు, కథలా పూర్ , పోతారం,సిరికొండ, అంబారీ పేట గ్రామాల దేవాలయాలలో ఏకాదశి వేడుకలను అంగ రంగ వైభవంగా ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా పూజరులు మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో శ్రీమాన్ నారాయణుడు పరబ్రహ్మ స్వరూపంగా భావించబడతాడని ఆయన నివాసం వైకుంటం. భూ లోకంలో ఆ వైకుంఠానికి ప్రతీకగా భావించబడే ద్వారానే వైకుంతమని , ప్రతీ సంవత్సరం ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి రోజున ఈ ద్వారం తెరిచి భక్తులకు దర్శన భాగ్య%శీ% కల్పిస్తారని ప్రజల నమ్మకం. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నారాయణుడు భక్తులకు దర్శనమిస్తాడని భక్తుల విశ్వాస%శీ%.భక్తులు అత్యంత భక్తీ శ్రద్ధలతో ఈ రోజును భావిస్తారని పూజరులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, దులురు ఆలయ ధర్మ కర్త ప్రముఖ వైద్యులు ఆకుల లక్ష్మి నారాయణ ,సర్పంచులు అజీమ్, ధర్మ పురి స్వప్న - జలంధర్, న్యావనంది శేఖర్,ముదాం రవి, వేముల లక్ష్మి - గాంగరాజ%శీ%, వేగ్యారపు శ్రీహరి,గుండారపు గంగాధర్, మేడిపల్లి రాజ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.

### - సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి

**సూర్య సిరిసిల్ల టౌన్**



డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ లో యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ముఖ్యంగా యువత గంజాయి వంటి మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డీజే లకు ఎటువంటి అనుమతి లేదని, డివిజన్ వ్యాప్తంగా పకడ్బందీగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నందున తల్లి దండ్రులు పిల్లలకి వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రజలందరూ ఇంటివద్దె నూతన సంవత్సర వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకోవాలని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి సూచించారు.

## నేరస్తునికి సంవత్సర కాలం జైలు, రెండు వేలు జరిమానా విధించిన పెద్దపల్లి న్యాయస్థానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన మూల ఏ గడ్డం కృష్ణయ్యఏ కృష్ణ అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలోని వస్తువులను పగుల కొట్టిన కేసులో పెద్దపల్లి న్యాయస్థానం కృష్ణకు ఒక సంవత్సర కాలం సాధారణ జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానను విధించినట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపారు. మీర్జంపేట్ గ్రామానికి చెందిన మూల రజిత తన ఇంటికి తాళం వేసి 2023 అక్టోబర్ 24 న తన బంధువుల ఇంటికి వెళ్ళగా,నేరస్తుడు కృష్ణ ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి డ్రిల్లింగ్ మిషన్తో ఇంటి గోడలను కూలగొట్టి ఇంటిలోని టీవీ ఫ్రిడ్జను, కరెంటు మీటర్ ను పగులగొట్టగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ముద్దాయి కృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మూల రజిత ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై టి శ్రీనివాస్ కేసు నమోదు చేసి నేర పరిశోధన ప్రారంభించి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. తదుపరి జిల్లా న్యాయస్థానంలో కేసు విచారణ రాగా ఇరువురి వాదనలు విన్న జడ్జి కే సునీత ముద్దాయి కృష్ణ నేరం చేసినట్లు రుజువు కావడం వలన నేరస్తునికి సంవత్సర కాలం సాధారణ జైలు శిక్ష తో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై వివరించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్య పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, ఏసీబీ జి కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశ పెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్, కోర్టు కానిస్టేబుల్ పి శ్రీనివాస్, లిసన్ ఆఫీసర్ పి కోటేశ్వర రావు లను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.



## గొర్రెల, మేకల కాపరులు నట్టల నివారణ మందులను తప్పనిసరి వేయించాలి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామంలోని గొర్రెల, మేకల కాపరులు నట్టల నివారణ మందులను తమ జీవాలకు తప్పనిసరి వేయించాలని కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్ అన్నారు. మంగళవారం పెగడపల్లి గ్రామంలో సర్పంచ్ అరెల్లి రమేష్ మేకల, గొర్ల నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాలకు అనారోగ్యం వస్తుందని నివారణ మందులు వాడడంతో పాటు సంపదకు భద్రత కలుగుతుందన్నారు. నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని, జీవాలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రైతులకు కలిగే ఆర్థిక నష్టం గణనీయంగా తగ్గుతుందని పశుపోషణతో ఉత్పత్తి పెరుగుతుందని వారు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మండల పశు వైద్యాధికారి గండు సురేష్ మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈనెల 23 నుంచి ప్రారంభమైన నట్టల నివారణ కార్యక్రమం 10 రోజులపాటు కొనసాగుతుందని మండలంలోని అన్ని గ్రామాలలో నట్టలమందు పంపిణీ చేస్తున్నామని పెగడపల్లి లో 4270 జీవాలకు నట్టల మందులు వేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ గండు సురేష్,సర్పంచ్ అరెల్లి రమేష్, ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాసరెడ్డి , అబ్దుల్ పాషా, గోపాలమిత్ర శ్రీను, వంశీ, రవీందర్, గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షులు పెంట రాజేశం, గొర్రె కాపర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గర్షకుర్తి గ్రామ శివారులో పేకాట రాయుళ్ల పట్టివేత

**సూర్య గంగాధర**



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ శివారులో మామిడి తోటలో రాత్రి పేకాట ఆడుతున్నట్టు సమాచారం తో సిబ్బంది తో కలిసి పట్టుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. గ్రామ శివారులోని మామిడి తోటలో రైడ్ చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతు కనిపించడం జరిగిందని వెంటనే అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా గ్రామానికి చెందిన దోస భాస్కర్ తండ్రి సుభాష్, చిందం మధు తండ్రి రాజేశం, పుల్కం కరుణాకర్ తండ్రి పోచయ్య, కంతం శ్రీధర్ శంకరయ్య, తాడిజెర్రి కి చెందిన బచ్చు తిరుపతి తండ్రి రాజయ్య, రాముడి జనార్ధన్ తండ్రి చంద్రయ్య, అచ్చంపల్లికి చెందిన రేకుల శ్రీనివాస్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి అని తెలిపారు, వారి దగ్గర నుండి పేకాట ముక్కలు 14,050 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్.

**సూర్య రామడుగు**

రామడుగుమండలంలోని కిష్టంపల్లి గ్రామంలో స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ దర్శించుకున్నారు.ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులువెంకట్రావుపల్లి ఉప సర్పంచ్ బద్ధం లక్ష్మారెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు మడికంటి శేఖర్,దైవల తిరుపతి గౌడ్,బద్ధం జైపాల్ రెడ్డి,తోట రజనికర్,జిల్లెల రవి,జిల్లాల అజయ్,అదిగొప్పుల సంజీవ్,తోట సంతోష్,జంగపెల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రామడుగులో పౌర హక్కుల దినోత్సవం..

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ మహమ్మద్ మోయిజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజేశ్వరిపౌరులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ స్థానిక నాయకులు జి పి సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**

మండలం లోని నల్లగొండ, తిప్పయపల్లి గ్రామాలలో పశువైద్య వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు గ్రామాలలోని గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ గ్రామ సర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,తిప్పయపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్, గొర్రెల, మేకల పెంపకం దారులు, గ్రామ ప్రజలు పశు వైద్య సిబ్బంది విఎ రాజేశం, రేగుల మహేష్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 బొగ్గు ఉత్పత్తి 37.28 లక్షల టన్నులు

## - అడ్రియాలలో మార్చి నెలలో 4వ ప్యానల్ ప్రారంభం - జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్‌లో ఏప్రిల్ 01వ తేదీ నుంచి డిసెంబర్ నెల వరకు బొగ్గు ఉత్పత్తి వివరాలను జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు మంగళవారం సెంటినరీ కాలనీలోని రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వెల్లడించారు. ఆర్జీ-3 డివిజన్ లో 46.90 లక్షల టన్నులకు బొగ్గు ఉత్పత్తి 37.28 లక్షల టన్నులతో 79 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఆయన తెలిపారు. ఓసీపీ-1,2లలో ఆఫ్ లోడింగ్ ద్వారా ఓబీ 296 లక్షల క్యూబిక్ మీటర్లకు 99.75లక్షల క్యూబిక్ మీటర్లు, కంపెనీ యంత్రాల ద్వారా 102 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను, 93.82 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీశారు. 47.53 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.34 లక్షల టన్నులతో 72 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 60.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 32.59 లక్షల క్యూబిక్ మీటర్లతో 54 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.20 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.27 లక్షల టన్నులతో 40 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.07 లక్షల టన్నులతో 110 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.

**- అడ్రియాల గనిలో మార్చి నెలలో 4వ ప్యానల్ ప్రారంభం**

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌కి డిసెంబర్ నెలలో నిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. నూతన ప్యానల్ పనులను త్వరలో పూర్తి అవుతాయని, బాధ్యతాయుతంగా నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని, ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జనవరి నెలలో మూడవ సిమ్ రోడ్ హేడ్డర్ యంత్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. 35 కిలోమీటర్ల డ్రైవ్ ఛేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వి.వి.సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి పాంటింగ్, జంగేటి రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గుండేటి శంకర్,ఐఈడీ డీజీఎం బి.టి.మురళి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, సీనియర్ పీఓ పి.రాజేశం, కో-ఆర్డినేటర్ రాంశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## తారతమ్యం... చట్టరీత్య నేరం...

**- రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిహారిక**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



గ్రామాల్లో కుల మతాల తారతమ్యం చూపరాదని అది చట్టరీత్య నేరమని కాల్వ శ్రీరాంపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిహారిక అన్నారు. మంగళవారం కాల్వరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిహారిక పాల్గొని ఎస్సీ కాల నీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరా దని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచు తులా మనోహర్ రావు మాట్లాడుతూ సమాజంలో పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు వారి సమస్య పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన అంశమే పౌర హక్కుల దినోత్సవం అన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోనే మన గ్రామంలో నిర్మించుకున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం చాలా పెద్దదని అది మన ప్రజలందరి సహకారంతో నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులా మనోహర్ రావు,ఉప సర్పంచ్ బొమ్మెళ్ల సుమలత, కార్యదర్శి మహేందర్, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, జిపిఓ స్వాతి, వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యాలయ సిబ్బంది స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు బాధ్యతాయుతంగా జరుపుకోవాలి

**సూర్య, ఓదెల**

నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని పోత్కపల్లి ఎస్సై రమేష్ తెలిపారు. మండలంలోని ఓదెల, కనగర్తి, కొలనూర్, గుంపుల, పోత్కపల్లి గ్రామాలలో చెక్ పోస్ట్ పెట్టి స్పెషల్ టీమ్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ జరుపుతామని మద్యం సేవించి, త్రిపుల్ రైడింగ్, చేయరాదని మద్యం సేవించి పట్టుబడితే కేసులతోపాటు భారీ జరిమానా వాహనాల సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. వేడుకల పేరుతో ప్రజా జవనానికి భంగం కలిగించరాదని అన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్ల లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

## రెండు రోజులు వ్యాపార అవగహన వర్క్ షాప్

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

జనవరి 5, 6న వ్యాపార అవగాహన వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఏ కీర్తి మంగళవారం తెలిపారు. సూక్ష్మ,చిన్న తరహా వ్యాపారుల కోసం Confederation of Indian Industry (CII) – సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఎంప్లాయిమెంట్ అండ్ లైవ్లీహుడ్ (CEL) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు వ్యాపార అవగాహన వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని, వర్క్ షాప్ ద్వారా పెద్దపల్లి పరిసర ప్రాంతాల సూక్ష్మ, చిన్న వ్యాపారులను శక్తివంతం చేయడం లక్ష్యంగా లాభ-నష్ట నిర్వహణ, ప్రమాద మూల్యాంకనం, బ్యాలెన్స్ షీట్ విశ్లేషణ, విక్రయ వ్యూహాలు, నగదు ప్రవాహం మెరుగుదల, మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన అందించబడుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనే వారికి పెద్దపల్లి ఎంట్రప్రెన్యూర్స్ డెవలప్మెంట్ ఫోరంలో సభ్యత్వం కూడా లభిస్తుందని, ఈ ఫోరం ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచిత హ్యాండ్ హోల్డింగ్ సహాయం, నిరంతర సామర్థ్యాభివృద్ధి. మెంటార్ షిప్, మార్కెట్ అనుసంధానాలకు సౌలభ్యం కల్పించబడుతుందని, సూక్ష్మ, చిన్న వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఆసక్తిగల వ్యాపారులు తమ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (EOI) ను https://ciicel.in/eoi/d16876b2-8ce0-4a92-8538-82f670b8728a లింక్ నందు తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## పేదింటి చావుకి పెద్ద దిక్కుగా హెల్పింగ్ హ్యాండ్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గౌడ సంఘం పెద్దమనిషి వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ మృతి చెందగా వారి కుటుంబాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. పేదరికాన్ని అనుభవిస్తూ తుది శ్వాస విడిచిన వారి దహన సంస్కారాలకి కూడా డబ్బులు లేని పరిస్థితిలో...హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షు డు నారగోని సతీష్ గౌడ్‌ని సంప్రదించగా దహన సంస్కారాలకు గాను రూ.20,000/- అందించారు. పూర్తి దహన కార్యక్రమాలకు, రైస్ బ్యాగ్స్, నిత్యావసరాలకు గాను అందించారు. ఈ కార్యక్రమంలో గీసగోని శ్రీనివాస్, గరిగంటి విష్ణు,మచ్చ గణేష్,వడ్లకొండ అభిరామ్,వడ్లకొండ శంకర్, హెల్పిం గ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో మంగళవారం వ్యవసాయ పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రమాదవశాత్తు కేజీ వీల్ ట్రాక్టర్ ఒకరిపై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం... జూపాక గ్రామానికి చెందిన మోడేపు రమేష్ అనే రైతు తన పొలం వద్ద కేజీ వీల్ ట్రాక్టర్ ను రిపేర్ చేస్తుండగా ఆకస్మాత్తుగా అది స్టార్ట్ అయి రమేష్ పై, అతని బంధువు సురేందర్ పై నుండి కేజీ వీల్ ట్రాక్టర్ వెళ్ళింది. దీంతో తీవ్ర గాయాలైన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

## తహసిల్దార్ ను సన్మానించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్లూరి జగదీశ్వర్ రావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందినందుకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్ జగదీశ్వర్ రావు పది నెలల్లోనే భూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల, రైతుల మన్ననలు పొందరన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అరెల్లి రమేష్, ఆకుల శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్, కాల్వశ్రీరాంపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివ రామకృష్ణ, పింగిలి మల్ల రెడ్డి,తాండ్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంగళవారం రామగుండం-3 ఏరియాలోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు లను మేనేజర్ పి.శరవణన్, ఇతర అధికారులు, కాంట్రాక్టర్, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ మంచి క్రమశిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరూ కలిసి కట్టుగా పనిచేసి ని నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కెమిస్ట్ సంతోష్ రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం వడ్ల బోనస్ రైతుల ఖాతాలలో జమ

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్లకు బోనస్ కింద 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం తెలిపారు. ఖరీఫ్-2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి కావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 33 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనీసం మద్దతు ధర చెల్లించి 834 కోట్లతో 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది వివరించారు. గడిచిన ఏడాది కంటే అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా ఖరీఫ్-2024-25 సీజన్ కి సంబంధించి 100 శాతం పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి ఇప్పటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్-2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని తెలిపారు.

## అక్రమ నిర్మాణం కేసులో నిందితుడి అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

**సూర్య, కరీంనగర్**

వేరొకరి స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం, బొమ్మకల్ గ్రామానికి చెందిన నాకర్ని నాన్జీ భాయ్ పటేల్ (తండ్రి శివ్ జీ పటేల్) తగాదాలో ఉన్న స్థలంలో నకిలీ పత్రాలు తయారు చేసి అక్రమంగా ఇల్లు నిర్మించాడని డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నిందితుడిని రెండవ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, కోర్టు రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.